24-1-1992 శుక్రవారం 8 పేజీలు సంపుటి :63 సంచిక :3 విడిప్రతి : రు. 1.50 లు

Regd. No. H.N.L. 18

జిల్లాకైము

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

కలర్ ఆటో జెరాక్స్

శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్

రాధా థియేటర్ ఎదురుగా

నెల్లూరు.

ఫోన్ :23649

బ్యాంకు అభ్యర్థి వేమారెడ్డి ? పోటీ వుండక పోవచ్చు !

సహకార ఎన్నికల్లో 'కోట' కుప్పకూలింది !

సహకార ఎన్నికల ఘట్టం పూర్తయింది. చప్పగా, పండని లేకుండా జరిగిపోయాయి ఎన్నికలు. ఉద్రిక్తతలు చెలరేగిన గ్రామాలు బహుకొద్ది. కలువాయి, కనుమూరు, సైదాపురంలలో మాత్రం పరిస్థితి అదుపు తప్పి పోలీస్ ఫైరింగ్ వరకు పోయింది. అయితే అవి గాలిలో కాల్పులే !

గ్రామ కక్షలకు, కార్పణ్యాలకు, స్పర్ధలకు పంచాయితీ ఎన్నికల తర్వాత అంతటి చేరుపొందిన సొసైటి ఎన్నికలు ఇంత మాత్రం ప్రశాంతంగా జరగడం విచిత్రమే. సహకార సంస్థల పట్ల క్రమక్రమంగా ప్రజలలో నన్నగిల్లుతున్న విశ్వాసానికి ఈ పరిస్థితి దర్పణం పడుతున్నది. ఎనటిరామారావు హయాంలో సింగిల్ విండోలకు గ్రామస్థాయిలో చాలా ప్రాధాన్యత రామన్నదన్న అభిప్రాయం కల్పించారు. దాని ఆశతో అందరూ ఆ పరపులకై పోటి పడ్డారు. ఆచరణలో అది పట్టి ప్రచారం మాత్రమేనని తెలిపోయింది. ఆ ఉత్సాహం చిరుగాలి పోయింది. ఇది వరకు సొసైటిలలో అధ్యక్షులు పెద్ద ఎత్తున బినామి రుణాలు తీసుకొనేవారు. తాము తిరిగి పదవిలోకి రాకుంటే ఆ పాపపు పనులన్నీ గ్రామంలో తెలిసిపోతాయని భయంతో సర్వం వదిలి, తిరిగి సొసైటిని తమ పరం చేసుకోవడానికి హోరాహోరీ పోరాడే వారు. దేవిలాల్ రుణాల రద్దు పథకం పుణ్యమా అని బినామీ రుణాలు చాలా వరకు రద్దయి పోయాయి. అందువల్ల మాజీ అధ్యక్షులలో ఆ పట్టుదల పోయింది. వ్యవసాయం దెబ్బ తిన్నందువల్ల గ్రామస్థాయి నాయకుల చేతిలో సైనలు ఆరడం లేదు. ఇంకొక ప్రక్క సెంట్రల్ బ్యాంకు దివాలా తీసే స్థితిలో వుందన్న సంగతి బయటపడిపోవడంతో సొసైటిలకు అప్పుసప్పులు వస్తాయన్న నమ్మకం ఎవరిలోనూ లేదు. ఆరొక పెద్ద నిరుత్సాహం ; గెల్చి సాధించేది ఏమీ లేదన్న నిస్పృహ; ఈ పరిస్థితులన్నీ సొసైటి ఎన్నికలు సాఫీగా సాగిపోవడానికి సహకరించాయి. గ్రామాలలో శాంతి భద్రతలను కాపాడాయి.

ప్రాథమిక సహకార సంఘాల ఎన్నికలు పూర్తి కావడంతో ఒక్కప్రధాన ఘట్టం ముగిసినట్లు లెక్క. ఇక అందరి కర్లు జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుపై పడుతాయి. కూడికలు, తీసివేతలు, కప్పల తక్కెడ గెంతులు, ఉధయవతవల్లో కాలుపెట్టి ఇద్దరి లెక్కలనూ తారు మారు చేసే గోడమీద పిల్లులు ... వగైరా వగైరాలన్నీ జోరుగా ప్రారంభమైనాయి.

జిల్లాలో తాలూకాల వారీగా లేదా నియోజక వర్గాల వారిగా ఎవరికెన్ని లభించాయన్న అంచనా వేయడం

జిల్లా అంతా కలసి తెలుగు దేశానికి యాభై సొసైటీలు కూడా రాలేదు !

అలవయ్యే పని కాదు. పరిస్థితి అంత స్పష్టంగా సుబోధకం కావడం లేదు. గెల్చిన వాటిలో ఎలు సొసైటిలను ఆ ప్రాంతంలోని రెండు వర్గాలూ తమవే నంటున్నాయి. అధ్యక్ష అధ్యర్థులు క్యాంపులు పెట్టి, సొసైటి అధ్యక్షులను పేకరించేవరకు ఏ అంచనా వేసినా కాకుల లెక్క, క్రిందే లెక్క.

అయితే స్థూలంగా చూస్తే మాత్రం సొసైటి ఎన్నికలలో కాంగ్రెస్ ధంకాధజాయించింది. సూళ్ళూరు పేట నుంచి ఉదయగిరి వరకు తెలుగుదేశం అంతు దొరకడం లేదు. గూడూరు డివిజన్ మొత్తం మీద చూస్తే ముఖ్యమంత్రి వర్గీయులు 75 శాతం సొసైటిలను హస్తగతం చేసుకున్నారు. ఆఖరుకు కోటలో సైతం నీదురుమల్లికి ఒక సొసైటి లభించింది. చిట్టేరు, కోగిలి, దుగరాజపట్నం వంటి సంఘాలు జనార్దన రెడ్డి పరం కావడంతో నల్లపరెడ్డి వర్గం చతికిల పడిపోయింది.

నెల్లూరు డివిజన్‌లో సైతం అదే పరిస్థితి. తెలుగుదేశం స్థానాలను వ్రేళ్ళ మీద లెక్క పెట్ట వచ్చు. రాపూరు, పర్వేపల్లి ప్రాంతాలలో ఆనం, నువ్వుల, శేషారెడ్డి వర్గాలు మూడా కాంగ్రెస్ లోనే వుండడంతో 90 శాతం సొసైటిలు వారి పరమైనాయి. రాపూరులో తెలుగుదేశానికి చెప్పుకోవడానికి కూడా ఒక్కటి లేదు. కావలి డివిజన్ పరిస్థితి అంతే ! ఉదయగిరిలో 16 సొసైటిలు వుంటే జానకిరాం గెల్చుకున్నారు. ఆయనకు చెప్పుకోదగిన నైతిక విజయం ఇది. రాజమోహన్ రెడ్డి, విజయరామిరెడ్డి వర్గాలు రెండూకలసి కత్తులు దూస్తుండడంతో ఉదయగిరిలో జానకిరాం ఇక తట్టాబుట్టా సర్దుకో వలసిందేనన్న ప్రచారం జరుగుతుండింది. ఈ నేపథ్యంలో పోటి జరిగిన సొసైటిలన్నింటినీ హస్తగతం చేసుకోగల్గడం మంత్రిగా ఆయన తన ప్రతిష్ట పెంచుకోవడమే !

కావలిలో యానాదిరెడ్డి సైతం అదే స్థాయిలో తన ప్రతిష్ట నిలుపుకున్నారు. అన్ని ప్రాంతాలలో రాపల ద్వారా ఎమ్మెల్యేలు తమ పరపు నిలుపుకుంటే యానాదిరెడ్డి మాత్రం రొడ్డి విజయం పాధించారు. 18 సొసైటిలకు గాను రెండు స్థలలో నిలిచి పోతే, 15 ఆయనకు వచ్చాయి. ఒక్కటి



చేజారింది. అల్లూరు సొసైటి ఎన్నికలో అఖండ విజయం ఎమ్మెల్యే శ్రీ విష్ణువర్ధన

రొవ 5 పేజీలో

C.R. 1009

ఫౌండేషన్ సీడ్ నుండి తీయబడిన వరివిత్తనములు వున్నవి.

మొలక గ్యారంటీ – కావలసిన వారు

పి.వి. యన్. విద్యాకర్ రెడ్డి

కృషినగర్

ముత్తుకూరు గోడ్డు 4 మైలు

☆అన్నామలై B.Ed ☆

1993 లో పూర్తిగా రద్దు

B.Ed కరస్పాండెన్సు కోర్సు 1993 లో దేశవ్యాప్తంగా రద్దుకానున్న కారణంగా, అన్నామలై యూనివర్శిటి 1992 వ సంవత్సరానికి ముందుగానే తన చివరి అడ్మిషన్లు ప్రకటించింది. వెంటనే మమ్మల్ని సంప్రదించి మీ సీటును తక్కువ ఖర్చులో రిజర్వు చేసుకోండి.

కరస్పాండెంట్ – విశ్వనాయుడు

విశ్వం B.Ed గైడన్స్

Opp. వేసిలబస్ స్కీమ్, టంగోరోడ్, నెల్లూరు.

బాడుగకు ఇవ్వబడును

నెల్లూరు ట్రంక్‌రోడ్, V.R. కాలేజి ఎదురుగా వున్న C.S.C. కాంప్లెక్స్ 2nd ఫ్లోర్‌లో మూరు 4500 చదరపు అడుగులు ఫ్లోర్ స్థలములో బిల్డింగ్ కట్టించి బాడుగకు యివ్వబడును, బ్యాంక్‌లకు గాని యితర ఆఫీసులకు గాని వారివారి వసతి ప్రకారం, కట్టించి బాడుగకు యివ్వబడును.

వివరములకు

చిన్నిశ్రీనివాసుల శెట్టి బ్యాయల్స్ శ్రీ చందన మెడికల్ ఈ స్టాప్సీ
ప్రా. చిన్ని వెంకట సుబ్బారావు 481c, పాగాతోట, నెల్లూరు
13/98 మండపాల వీధి, నెల్లూరు. (వెన్నెల రెస్టారెంట్ ప్రక్కన)
ఫోన్. నం. 23948

ఉద్యోగస్థులు కావలెను

నెల్లూరు మా నంస్థ కార్యాలయములో – గ్రామీణాభివృద్ధి సేవా కార్యక్రమాలకు, ప్రాజెక్టులు తయారు చేయుట, దేశ విదేశీ నంస్థలతో (ఇంగ్లీషు) ఉత్తర ప్రత్యుత్తరములు నడవగల సామర్థ్యం కలిగిన రిపైర్డ్ అధికారులు, అభిరుచికలిగిన వట్టభద్రుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. అనుభవం, వని నైపుణ్యతను బట్టి గౌరవ వేతనములు నిర్ణయించబడును.

1. ప్రాజెక్టు అధికారి - 1
2. ఆఫీస్ ఇన్‌చార్జి : - 1 మహిళా అభ్యర్థిని - నైపుణైదింగు ఇంగ్లీషు, తెలుగు తెలియాలి.
3. మండల మహిళా కోఆర్డినేటర్లు : ANMs -3 , (జిల్లాలో మా 45 మహిళా నంఘాలకు మహిళా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించగల్గిన మహిళా సోషల్ వర్కర్లు).
ఇంటర్వ్యూ : 1-2-1992 ఉ. 10 గం.నుండి సా. 5. గం. వరకు
(అభ్యర్థులు నేరుగా బయోడేటాతో ఇంటర్వ్యూకు రావచ్చును)

ఇంటర్వ్యూ స్థలం

డా. బి. ఆర్. అంబేద్కర్ భవనము జ్యోతి గురవయ్య
కొండాయపాళెంగేటు సోషల్ వర్కర్
గ్రామీణ నెల్లూరు



కిసాన్‌మేళ

9 తేది నెల్లూరులో వరివరిశోధ నాలయంలో జరిగిన కిసాన్‌మేళ నందర్భంలో ఎడమ వైపు క్షేత్ర నందర్శనంలో వున్న వ్యవ సాయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ యం.వి.రావు, నెల్లూరు వరిశోధ నాలయాధిపతి డా.రామవరెడ్డి, ప్రాంతీయ వరిశోధనాధికారి డాక్టర్ కోటీశ్వరరెడ్డి, కుడి వైపు క్షేత్రంలోని 9672 - 96 మెలగొలకు రకాన్ని చూస్తున్న రైతుల బృందం.

దనియాల సాగు లాభసాటి

డాక్టర్ ఎన్. ఈశ్వరరెడ్డి

దనియాలను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో విరివిగా సాగుచేస్తున్నారు. దేశం మొత్తం మీద 360 వేల హెక్టారులలో సాగు చేయబడుతూ, సాలీనా 108 వేల టన్నుల దనియాలను మన దేశం ఉత్పత్తి చేస్తున్నది. సరాసరి దిగుబడి దేశం మొత్తాన్ని పరిగణనలోకి ఋతీసుకున్నప్పుడు హెక్టారుకు 29.8 కిలోలు మాత్రమే. ఐతే, మనం సాలీనా విదేశాలకు మూరు కోట్ల రూపాయల విలువైన దనియాలను ఎగుమతి చేస్తున్నాం.

మన నిత్య జీవితంలో, దనియాల ఉపయోగాన్ని గురించి చెప్పనవసరం లేదు. దనియాల నుండి తీసిన నూనె చాల విలువైనది. ఈ నూనెను, సువాసన ద్రవ్యాల్లో, సౌందర్య పోషక పదార్థాల్లో, మత్తు పానీయాల్లో, మందుల తయారీలో వాడుతారు.

ఏ పంటైనా, ఎన్ని ఎరువులు వేసినా, ఎంత నీరు కట్టినా, ఎన్ని మేలైన యాజమాన్యపు పద్ధతులను పాటించినా, ఎక్కువ దిగుబడి ఇవ్వగల సామర్థ్యం లేని విత్తనాన్ని వాడితే, ఆ పంట నుంచి మనం అధిక దిగుబడిని పొందలేం. అంటే మనం వాడే విత్తనం, సరియైన యాజమాన్యపు పద్ధతులు పాటించినపుడు, అధిక దిగుబడి ఇవ్వగల శక్తిని కలిగివుండాలి. మనం ఇప్పుడు వివిధ దనియాల రకాలను గురించి తెలుసుకుందాం.

గుజరాతు దనియం -I

దీనిని 1974 లో విడుదల చేశారు. ఎక్కువ దిగుబడి ఇస్తుంది. ఎక్కువ కొమ్మలుంటాయి. విత్తనాలు పెద్దవిగా, ఆకుపచ్చగా వుంటాయి. పంట వ్యవధి 112 రోజులు. సరాసరి దిగుబడి హెక్టారుకు 100 కిలోలు. గుజరాతు వ్యవసాయ విశ్వ విద్యాలయం, జూనాగఢ్ సెంటరు నుంచి దీనిని 1974 లో విడుదల చేశారు.

కో - 1

మొక్కలు పొడవుగా వుంటాయి. కొత్తిమీరకు, దనియాలకు కూడా పనికి వస్తుంది. విత్తనాలకు పట్టే బూజు తెగులును తట్టుకోగలదు. 110 రోజులు పంట కాలం. దిగుబడి హెక్టారుకు 500 కిలోలు మాత్రమే.

కో - 2

అధిక దిగుబడి రకం కింద లెక్కవేయవచ్చు. ఇది కూడ ఇటు కొత్తిమీరకు అటు విత్తనం కొరకు అనువైనది. రబీ, ఖరీఫ్ రెండు సీజన్లకు పనికి

కొరవ 6 పేజీలో

సంస్మరణ



శ్రీ గంగపట్నం వెంకట సుబ్బారెడ్డి గారు — మరణం. 30.1.1989

శ్రీమతి కృష్ణమ్మ — మరణం. 9.10.1967

వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ

కుమారులు

డా. జి.ఆర్. రెడ్డి – బెంగుళూరు

శ్రీ జి.డి. రెడ్డి – గూడూరు

కుమార్తెలు

శ్రీమతి కోడూరు ప్రమీలమ్మ

శ్రీమతి పల్లేటి పద్మావతమ్మ

శ్రీమతి ఐ. శేషమ్మ, శ్రీమతి వి. శేషమ్మ


వినాకి శీరం

'భవనం' బదలి !

పాపం, మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకటరాంకు ఇంతలోనే ట్రాన్స్‌ఫర్ వచ్చింది. కాంగ్రెస్‌లో వుండి జనతాదళ్‌లోకి పోయి ఎంతోకాలం కాలేదు; జనతాదళ్ నాయకుడిగా రాష్ట్రంలో పెద్దగా గుర్తింపు పొందలేదు ; అంటే ఆ పార్టీ కార్యకలాపాలలో పనిచేయలేదు ; నిష్కూరమైనా నిజం చెప్పాలంటే జనతాదళీయుడుగానే కాదు, రాజకీయ వాదిగా కూడా రాష్ట్ర ప్రజల స్మృతి పథంలోలేరు. ఒక మాజీ ముఖ్యమంత్రి లద్దులాగా దొరికాడని జనతాదళ్ తన జాతీయ కార్యవర్గ సభ్యుణ్ణి చేసింది కాని, అంత పెద్దస్థానం ఇవ్వ దగిన రాజకీయ పలుకుబడికాని, ప్రజాదరణ గాని, నాయకత్వ స్థాయి గాని వున్న వ్యక్తి కాదు. అటువంటి వ్యక్తి ఇంతలోనే పార్టీకి ఎందుకు గుడ్ బై చెప్పవలసి వచ్చిందో అర్థం కావడం లేదు. ఏ కారణంతో కాంగ్రెస్ నుండి వైదొలిగారో, ఏ కారణంతో జనతాదళ్‌కు రాజీనామా ఇచ్చారో బోధపడడం లేదు. కాంగ్రెస్‌లో లభించని లబ్ధి ఏదైనా జనతాదళ్‌లో దొరుకుతుందని ఆశించి వుండాలి ; అది లభించకపోవడమే గాదు, లభించగలదనే ఆశ కూడా లేనందువల్ల బైటకువచ్చారనుకోవాలి !

శ్రీ భవనం వెంకటరాం కాంగ్రెస్ నుండి బయటకు పోవడమే, విశ్వాస ఘాతకమవుతుంది. కర్నూలులో ఒక మంత్రికి పి.ఎ గా వున్న వ్యక్తికి ఆంధ్రప్రదేశ్ మంత్రిత్వమే గాదు, ముఖ్యమంత్రిత్వాన్ని కూడా ఇచ్చింది కాంగ్రెస్. శ్రీమతి జయప్రద మంత్రి అయినప్పుడు శ్రీ వెంకటరాం బయట ప్రపంచానికి అంతగా తెలియదు. అటువంటి వెంకటరాం సాక్షాత్తు ముఖ్యమంత్రి కాగలిగాడు. అర్హత కంటే అదృష్టం, అదృష్టం కొద్దీ అవకాశం ఆ విధంగా త్రోసుకొని లాగడమే గాక, జట్టుపట్టి పైకి రావడానికి ఢిల్లీలో పలుకుబడి గలిగిన కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి షీలాకౌల్ వుండడం వల్ల అది పార్యమైంది. ఎటొచ్చి అది కాంగ్రెస్ పుణ్యమే. రాజకీయంగా మాత్సమానురాలైన కాంగ్రెస్‌కు వీపు చూపి, దాని ప్రత్యర్థి పార్టీలో చేరడం కంటే నీతిమాలినతనం ఏముంటుంది ?. కాంగ్రెస్ అవినీతితో కుళ్ళిపోయింది, అభివృద్ధి నిరోధకంగా తయారైంది కాబట్టితాను ఆ పార్టీ నుండి నిష్క్రమించానని చెప్పే నైతిక హక్కు శ్రీ వెంకట్రామ్‌కు లేదు. ఆ విషయంలో ఆయన పవిత్రుడేమా కాదు. అతి తక్కువ వ్యవధిలో అత్యంత ఎక్కువగా అన్ని విధాలా అప్రతిష్టపాలైన వ్యక్తి ఆయన. ముఖ్యమంత్రిత్వం వంటి పెద్ద పదవి నదిష్ఠించడానికి వెంకట్రామ్ అనర్హుడని నా వుద్దేశ్యం కాదు. ప్రతిభా వ్యుత్పత్తులు, మాట మర్మాలు తెలిసిన కవపడని అసాధ్యుడు. కాని పార్టీలో వెనుక వరుసలో వుండి హఠాత్తుగా విస్మయకరంగా, నాటకీయంగా ముఖ్యమంత్రి అయిన వాడని నా అభిప్రాయం. అటువంటి వ్యక్తి 'చన్నుగుద్ది' పోయారంటే ఏదో ఆశాభోపాయం ; నిలువునా ఆశాభంగం పొందాయి – అంతే ! ప్రధాని – కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి.వి. పార్టీ నుండి పోయిన వారందరినీ తిరిగి రమ్మని పిలుపు ఇస్తున్నారు గాని, అవకాశవాదాన్ని ప్రోత్సహించడం పార్టీకి అనర్థమేమోనని పిస్తుంది. తరకలు తట్టుకు కంటే గట్టి గింజలు ముంతకు మేలు.

కొరవ 6 పేజీలో



జమీన్‌రైతు

సబ్సిడీ బియ్యం

ఎట్టకేలకు, చిట్టచివరకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యం పథకం సవరింపుపై ఒక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్ర ఖజానకు పెనుభారమై, నిధుల డ్రెయిన్‌గా మారిన ఈ పథకం కుదింపుకైనా సాహసించినందుకు ముఖ్యమంత్రి శ్రీ జనార్దన రెడ్డిని అభినందించాలి ! ఓట్ల కోసం రాజకీయ వాదులాటే మామూలూరంలో శకుని పాచికల వంటిదీ సబ్సిడీ బియ్యం పథకం. 1982 లో ఎన్‌టిఆర్ తన ఎన్నికల ప్రచారంలో చేసిన నవాలక్ష వాగ్దానాలలో ఇదీ ఒకటి. ఆయనకు క్రెడిట్ పోతే తమకు ఓట్లు చేజారి పోతాయేమోనని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తన అంతిమ ఘడియల్లో ఆరాఠాదరా దీనిని ప్రవేశ పెట్టింది. ఆ తర్వాత అధికార పీఠమధిష్ఠించిన ఎన్‌టిఆర్ 'అన్నవరం' గా దానికి ప్రచారం కల్పించి ఆమలు చేశారు. అయితే ఆనాడు ఎఫ్‌సిఐ బియ్యం ధరకు, ఈ పథకం క్రింద పంపిణీ ధరకు తేడా కేవలం 25 పైసలు. తొలి ఏడాది ప్రభుత్వ బడ్జెట్ నుంచి 30 కోట్లు మాత్రమే దీనికి వెచ్చించారు. కేంద్రం ఏటా పెంచే మద్దతు ధరల ఫలితంగా సంవత్సర సంవత్సరానికీ – సబ్సిడీ బియ్యంపై ప్రభుత్వ సబ్సిడీ పరిమాణం అపరిమితంగా పెరిగి, ఈ ఏడాదికి 800 కోట్లకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా పెట్టుబడి మొత్తం కలిపినా 800 కోట్లు లేదు. ఇందులో చిల్లిగవ్వ కేంద్రం నుంచి రాదు. పూర్తిగా రాష్ట్ర వనరులనుంచే ఖర్చు చేయాలి ! దాని ఫలితమే గత ఐదారేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి అరుగంటడం. ఉన్న నిధులన్నీ బియ్యం కొనుగోలుకే చాలడం లేదు. ఇక రోడ్లకు, విద్యుత్‌కు, నీటి పారుదల పథకాలకు నిధులెక్కడి నుంచి తెస్తారు ?

ఈ పథకాన్ని కొనసాగిస్తే ప్రభుత్వం దివాలా తీయడంతో పాటుగా అభివృద్ధి అదృశ్యమై పోయి, నిరుద్యోగం వంటి సమస్యతో పాటు పారిశ్రామిక వ్యవసాయ ఉత్పత్తులూ క్షీణించి ప్రజలు భవిష్యత్‌లో చెప్పలేనంత నష్టపోతారని ఆర్థిక శాస్త్ర నిపుణులు హెచ్చరిస్తూనే వుండినారు. కాని రద్దు మాట తమ నోట వస్తే తమ రాజకీయభవిష్యత్ భూస్థాపితమై పోతుందనే భయంతో ఏ రాజకీయ వాది అందుకు సాహసించలేదు. చెన్నారెడ్డి గారు అందుకు ప్రయత్నిస్తే, అందరూ కలిసి ఆయన్ను హడలగొట్టేశారు.

ఈ నేపథ్యంలో, జనార్దన రెడ్డి ప్రభుత్వం ఈ కఠోర నిర్ణయాన్ని తీసుకోవడం అభినందించ దగిన విషయం. అయితే పథకాన్ని పూర్తిగా రద్దుచేయడానికి ఆయనకు సైతం ధైర్యం చాలలేదు. ధరను 3.50 కి పెంచి, నెలకోటాను 16 కిలోలకు తగ్గించి కొంతలో కొంత ఖజానా దివాలా తీసే స్థితిని కాపాడారు. ఈ మార్పుల వల్ల కలిగే ఆదా మొత్తం 200 కోట్లు. అంటే ఇంత కఠిన నిర్ణయం తీసుకున్నా, ఈ పథకం పై ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఏటా 600 కోట్లు కోల్పోవలసి వస్తున్నది. ఆ డబ్బువుంటే రెండేళ్ళకొక తెలుగు గంగ ప్రాజెక్ట్ పూర్తి అవుతుంది. ఏటా 6 లక్షల ఎకరాల బీడు భూములు మాగాణులౌతాయి. ఐదంటే ఐదే ఏళ్ళలో దేశానికి అవసరమైన ఆహారం చవకగా అందించే స్థితికి ఆంధ్రప్రదేశ్ చేరుకుంటుంది.

రాష్ట్ర ప్రగతిని ఇంతగా క్రుంగదీసే ఈ పథకం వల్ల ప్రజలకు కల్లే లాభం మాత్రం శూన్యం. ఓపన్‌మార్కెట్‌లో ఈ రోజు బియ్యం ధర ఆరు రూపాయలు. అంటే కిలోకి రూ. 2.50లు తక్కువకు బియ్యం దొరకుతా యన్నమాట. 16 కిలోల మీద కుటుంబానికి కల్లే మిగులు కేవలం 40 రూపాయలు. ఇది ఒక మనిషికి రెండంటే రెండు రోజుల కూలితో సమానం. ఏ పేదవాడి కుటుంబానికీ దీనితో జరిగే మేలు అసలు లేదు ; కాని అదే పేదవాడు దినివల్ల తన భవిష్యత్‌నే కోల్పోతున్నాడు.

పథకం కుదింపు పై ఆగంచేస్తున్న ప్రతిపక్షాలకు ఈ లెక్కలు తెలుసు ; సబ్సిడీ బియ్యం వల్ల రాష్ట్రం ఎంతగా పతనమై పోతున్నదీ తెలుసు. కాని, ఆ నిజాన్ని వారు ఒప్పుకోరు. దినిపై ఉద్యమం సాకుతో మరి వాలుగు ఓట్లు సంపాదించుకోవాలని వారి తాపత్రయం. ప్రజలు ఏమైపోయినా రాజకీయ నాయకులకు నష్టం లేదు ; ప్రజల ఓట్లు దొరికితే చాలు. అందుకు ఆ ప్రజలనే మధ్య పెట్టడానికి వారు నిరంతరం కృషిచేస్తారు. అది మన దేశ ప్రజాస్వామ్యం దౌర్భాగ్యం ; మన ప్రారబ్ధం.

బియ్యం పథకం తగ్గింపుపై ఆందోళన చేస్తున్న రాజకీయ పార్టీలు, ఓట్ల కక్కుర్తి ప్రక్కన పెట్టి, ఆత్మవంచన కట్టిపెట్టి, ప్రజా సంక్షేమం దృష్ట్యా ఈ పథకం రద్దుకి ఆహ్వానించాలి !

జమీన్‌రైతు 23.1.1942

8పేజీలు : ఆణా

నెల్లూరులో మొహరం

మద్రాసు గవర్నమెంట్ వారి సలహాలమేరకించి కాబోలు ఈ సారికి నెల్లూరులో మొహరం పంగులో పులివేషాలకు అధికారులు లైసెన్సులు ఇవ్వలేదు. పంగుగకు మూడు రోజులు ముందు ఉత్సవం జేసుకున్న, ముసల్మానులు పెట్టెలు దింపకూడదని తీర్మానించుకున్నట్లుంది. మనలో మనం సరిదిద్దుకోలేక మూడవ మధ్యస్థానికి పోతే ఏమౌతుందో చూడండి !

వేగూరు సమ్మె – గాంధీ గారు

తిరుగా 10 మందిని 21 తేది అరెస్ట్ చేశారు. వేగూరు సమ్మె విషయం గాంధీ గారి వరకు పోయిందనీ, మిల్లు కూలీల వలెనే వ్యవసాయ కూలీలు గూడ సమ్మె చేయడానికి అధికారం వుందని గాంధీ గారు అంగీకరించారని రాఘవయ్య గారు చెబుతున్నారు.

పొన్నలూరు రెడ్డి గారి ఔదార్యము

గూడూరులో గొప్పమైకా వ్యాపారము జేయు మాజీ కాంగ్రెస్ ప్రెసిడెంటు గారైన శ్రీ పొన్నలూరు వీరరాఘవ రెడ్డి గారు తే 20 ది తన సుందరమయిన నూతన గృహ ప్రవేశ సందర్భమున తన ఫ్యాక్టరీలో పని చేయు కార్మిక స్త్రీలకు ఒక చీర, రవికె వంతున

50 ఏళ్ళ క్రితం ఈ వారం

సుమారు 250 మందికి పంచి పెట్టిరి. గుమాస్తాలకు వొక్కక్కరికి రూ. 250 వంతున వారువారు కోరిన వస్త్రువులనిప్పించిరి. ఉదయం మొదలు పాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా సుమారు 4000 మందికి అన్నము పెట్టిరి. రెడ్డి గారు ఔదార్యంతో బీదలకు 3000 రూలు ఖర్చు పెట్టి నందులకు గ్రామవాసులు కొనియాడుచున్నారు.

బుచ్చి కేసు తోసి వేశారు

దీన్ని బుచ్చిరెడ్డిపాళెం అంటారు. ఇప్పట 11.6.1941 తేది మేకు పాపా మియ్యాసాహెబ్ బసూరూర్ గారిని, విస్సగుంట వెంకటకృష్ణా రెడ్డి గారు కొగలించి పట్టుకోగా కోట అచ్చయ్య శెట్టి, బైన శంకరయ్య గారలు వరలో నుండి తమ బిచ్చువాలను రుళిపించి హరహరమహాదేవ అని యద్ధ మొక్కతో పొడిచారని జంగం సుబ్బయ్య కేసు పెట్టారు.

ఇంతింతై, మరి ఇంతయ్య కడకు నంతై చివరకంతై రెడ్డోరి గుమ్మడి కాయంతై హిందూ మహమ్మదీయ ఘర్షణ వరకు దెచ్చి అధికారుల క్రూరదృష్టి, కోదండరామస్వామి గారి వక్ర దృష్టి, ఏకీకతమై 7 మాసాల కథ నడిచి మొన్న 15 తేది కనుమ పండుగ ఉత్తరాయణ పుణ్యకాలంలో జిల్లా జడ్జి గారు తోసివేశారు. సాక్షులు ఫిర్యాదు బంధువులు ఇద్దరు, డొద్దవారి క్లీనరు ఇంకొకరు ఆ క్లీనరు సరిగ్గా సాక్ష్యం చెప్పలేదని ఆ కారు కోపం చేసుకున్న – అతగాడు మాత్రం వీధుల్లో సమాజ్ చదువుతున్నారు పాపం !

చక్కెర ధర పెంచినప్పుడు చెరకు ధర ఎందుకు పెంచరు ?

కేంద్ర ప్రభుత్వం చక్కెర ధరను రూ. 6.10 ల నుంచి రూ. 6.90 లకు పెంచింది. అంటే కిలోకి 80 పైసల పెచ్చింపు అన్నమాట. కాని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చెరకు మద్దతు ధరను పెంచడం లేదు. టన్ను రు. 2.95 లు మాత్రమే నిర్ణయించనున్నాము చక్కెర మంత్రి చెప్పినట్లు పత్రికలలో వార్తలు వచ్చాయి. ఇది రైతుకు ఆశాభంగం కల్గించే విషయం. అసలు క్రషింగ్ సీజన్ అట్టాబరులోనే ప్రారంభమైనా ఇప్పటివరకు మద్దతు ధర నిర్ణయించక పోవడం అన్యాయం.


మొలాసిస్ అమ్మకం ద్వారా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు టన్నుకు 3 వేల రూపాయల వరకు ఆదాయం పొందుతున్నాయి. చక్కెర రేటు పెంపుద్వారా మిల్లులు లాభపడతాయి. అటువంటప్పుడు చెరకు రైతు మాత్రం తక్కువ ధరకు చెరకు ఎందుకు అమ్మాలి ? అని ప్రోత్సాహకాలు కలిపి కనీసం టన్నుకు రు. 450 లైవ వచ్చేటట్లు ధర నిర్ణయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

–పసి రెడ్డి

నెల్లూరు

కోటమిట్ట మీదుగా టౌన్ బస్‌లు నడపాలి !

నెల్లూరు టౌన్‌లోని కోటమిట్ట, హైకోర్టు రోడ్డు, డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయాల మీదుగా ఇదివరకు టౌన్ బస్‌లు నడిచేవి. ఎందువల్లనో ఆ బస్సులన్నీ ఇప్పుడు నేరుగా ట్రంకురోడ్డు పైకి మరలి రోవూరు వెళ్ళి పోతున్నాయి. ఈ ప్రాంతాలలోని ఉద్యోగులు, విద్యార్థులు ట్రంకురోడ్డులోని స్టాపింగ్‌ల వరకు నడిచి వెళ్ళి బస్ ఎక్కవలసి



వస్తున్నది. రూట్ వున్న దారిలో కాకుండా టౌన్ బస్‌లు ఆర్థరారిలో మళ్లిపోతుంటే ఆర్‌టిఒ అధికారులు ఎందుకు పట్టించుకోరో అర్థం కాదు. ఇప్పటికైనా ఆర్‌టిఒ గారు చొక్యం చేసుకొని ఈ అసౌకర్యం తొలగించాలని మనవి.

–పి. జీలానిబాష

నెల్లూరు

రైతులకు శుభవార్త

గెల్కో ఆటోమేటిక్ స్టార్టర్ స్విచ్

CPRI TESTED



పూర్తి గ్యారంటీ

- ఖరీదు తక్కువ, ఇంటిలో ప్రశాంతంగా ఉంటుంది. ఇది మీకు నమ్మినబంటులా పని చేస్తుంది.
- ఇది Low/High వోల్టేజి వచ్చినపుడు మోటారు కాని పోకుండా ఆపి మళ్ళీ మామూలు వోల్టేజి వచ్చినపుడు దానికదే ఆటోమేటిక్‌గా స్టార్టు చేయును.
- కరెంటు సరఫరా మొత్తానికి పోయి మళ్ళీ వచ్చినపుడు మోటార్‌ను ఆటోమేటిక్‌గా స్టార్టు చేయును.

పని సామర్థ్యము

1. మోటార్‌ను ఆటోమేటిక్‌గా ఆన్ & ఆఫ్ చేయును.
2. ఎక్కువ / తక్కువ వోల్టేజి నుండి మోటారును కాలి పోకుండా కాపాడును.
3. మోటారును రెండు ఫేజుల మీద నడుస్తున్నపుడు ఎర్రు కాపాడుతుంది.
4. ఎన్ని H.P. మోటారుకైనా వనిచేయును.

కావలెను : మండల, తాలూకాల వారీగా డీలర్లు మరియు సేల్స్‌రెప్రజెంటేటివ్‌లు కావలెను. ఆసక్తిగల వారు 24, 25 & 26 తేదీలలో నెల్లూరులో సంప్రదించగలరు.

RAHUL INDUSTRIAL SERVICES

W16/1584, Near SBH, Ramamurthy Nagar, Nellore - 524 003.

IVA, Flat No. 19, Bharani complex Minister Road, Secunderabad, Phone: 849375

నెల్లూరు [illegible] విశ్లేషకుడు

పద్మశ్రీ నివేదిక

పార్లమెంటు సభ్యురాలు కుమారి పద్మశ్రీ జిల్లాకు సంబంధించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావుకు ఒక నివేదిక సమర్పించారు. కృష్ణపట్నం రేవు నిర్మాణం ఎనిమిదవ ప్రణాళికలో నైనా చేపట్టాలని, పెన్న ఆయకట్టును ఆధునాతనం చేయాలని, కృష్ణపట్నం వద్ద సూపర్ థర్మల్ కేంద్రం నెలకొల్పాలని ఆమె తన నివేదికలో ప్రధానిని కోరారు. నవంబరు వరదలకు విపరీతంగా నష్టపోయిన రైతాంగానికి సహాయం అందించాలని కూడా ఆమె విజ్ఞప్తి చేశారు.

కుమారి పద్మశ్రీకి ప్రచారం తక్కువగా వున్నట్లుందిగాని, కొత్తయినా జిల్లా విషయాల్లో శ్రద్ధ వహిస్తున్నది.

బహిరంగ వేలము

కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని వస్తువులు

(3) ఆర్. పృధ్వీరాజ్ పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం. 140 రు, 18.2.12A కొర్లగుంట తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడచినప్పటికి నుండి వరకు గల విడిపించని - వస్తువులు తేది.27.1.92 పుదయం గంటలు 10ల నుండి 18.2.12A కొర్లగుంట తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడను.

(4) యస్. పుఖరాజ్ పాన్ బ్రోకర్. పి.బి.యల్. నెం. 278 రు. 249 అక్రాంపల్లి రోడ్డు తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 4-11-89 నుండి 31.12.90 వరకు గల విడిపించని వస్తువులు తేది 27-1.92 మధ్యాహ్నం గ. 3 ల నుండి 249 అకరామ్ పల్లి రోడ్డు – తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

(5) పి కిస్తూర్ చంద్ అరిత కుమార్ పాన్ బ్రోకర్స్ పిబి యల్ నెం. 200 రు 3 వ లైను –బ్రాడీపేట, గుంటూరు వారి తాలూకు కాలపరిమితి గడిచనప్పటికి 3.1.90 నుండి 30.12.90 వరకు గల విడిపించని బాకీ వస్తువులు 28.1.92 పుదయం గం. 10 ల నుండి 3 వ లైను బ్రాడీపేట, గుంటూరు పై అడ్రసులో గలవారి అంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

(6) శాంతి అండ్ కో పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం 75 రు 15 బజారువీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 21.6.90 నుండి 2.12.90 వరకు గల విడిపించని వస్తువులు వేలంకేట లాగులో వివరించిన ప్రకారం తేది27.1.92 న కాకుండా 29.1.92 పుదయం గం. 10 ల నుండి 15 బజారువీధి తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

(7) సురేష్ పాన్ బ్రోకర్ పి.బి.యల్. నెం. 230 రు 20.2.764 కొర్లగుంట రోడ్డు – తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 4.7.90 నుండి 2.11.90 వరకు గల విడిపించని వస్తువులు సీలు కాట లాగులో వివరించిన ప్రకారం 27.1.92 న కాకుండా 29.1.92 మధ్యాహ్నం 2 గం. 3 ల నుండి 20.2.764 కొర్లగుంట

తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

(8) జి. నర్సింగ లాల్ శర్మ పాన్ బ్రోకర్ పి.బి.యల్. నెం 45 రు. 8/201 బజారువీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 1.9.90 నుండి 30.11.90 వరకు గల విడిపించని వస్తువులు 4.2.92 పుదయం గం. 10 ల నుండి రి 8/201 బజారువీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

(9) యం. గోవిందలాల్ శర్మ పాన్ బ్రోకర్. పి.బి.యల్. నెం. 218 రు 20.2.708 కొర్లగుంట తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 6.8.90 నుండి 18.12.90 వరకు గల విడిపించని వస్తువులు 4.2.92 మధ్యాహ్నం గం. 2 ల నుండి 20.2.708 కొర్లగుట తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

(10) భారతి పాన్ బ్రోకర్ పి.బి.యల్. నెం. 131 రు. 274 ప్రకాశం రోడ్డు తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 9.12.89 నుండి 31.12.90 వరకు గల విడిపించని వస్తువులు 8.2.92 పుదయం గం. 10 ల నుండి 274 ప్రకాశం రోడ్డు, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

(11) శేట్ గిరాజ్ పాల్ కుమార్ అండ్ అండ్ కో, పి.బి.యల్ నెం. 21/80.81 6రు 14/190 కాపువీధి, నెల్లూరు వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 18.7.88 నుండి 3.7.90 వరకు గల విడిపించని వస్తువులు 1.2.92 పుదయం గం 10 ల నుండి 14/190 కాపువీధి, నెల్లూరు బహిరంగముగా వేలము జరుపబడును.

(12) పులాల్ ఓం ప్రకాశ శర్మ పాన్ బ్రోకర్స్, పి.బి.యల్. నెం. 159 రు. 779 గిరిపురం, తిరుపతి వారి తాలూకు తేది 3.1.90 నుండి తేది 14.9.90 వరకు గల విడిపించని వస్తువులు 5.2.92 పుదయం గం. 10 ల నుండి 779, గిరిపురం, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

కె. వి. రామకృష్ణారావు
ప్రభుత్వము నియమించిన వేలము దారు
11/268, సంతపేట, నెల్లూరు

అరాచకపు ట్రాఫిక్ – ఇద్దరు బలి

అరాచకంగా పరమ అబందరగా అధ్వాన్నంగా వున్న నెల్లూరు ట్రాఫిక్‌కు గతవారం రెండు నిండు ప్రాణాలు బలి అయ్యాయి. టవున్ బస్‌ల స్వైర విహారం వల్ల, లారీలు తదితర వాహనాల రాకపోకలు విపరీతమైపోయినందువల్ల టవున్‌లో రోజూ ఒకరు చావడమో, ఎందరో గాయాలతో ఆస్పత్రి పాల్గావడమో, అంగ వికలాంగులవడమో జరుగుతున్నది. రోడ్డు మీద కదలాలంటే హడలెత్తి పోతున్నది. ట్రంకురోడ్డు దాటడం సామాన్యులకు సాధ్యం కావడం లేదు.

19 తేది ఫత్తేఖాన్ సెంటరులో రోడ్డు ప్రక్కన స్కూటర్ పట్టుకొని నిలిచి వుండిన వి. శ్రీనివాసులు అనే యువకుణ్ణి ఒక బస్ ఓవరోటేక్ చేయడంలో తొక్కేసింది. అతని స్వగ్రామం దంపూరు ; మూడేళ్ళ క్రితం వివాహమైందట ; ఒక చిన్న బిడ్డ. ఎల్.ఐ.సి. కి చెందిన శ్రీ తిరుపతి నాయుడు అల్లుడట. ఆర్.టి.సి. బస్‌స్టాండు ఎదురు కొట్టలో వున్న శ్రీనివాస ఫర్టిలైజర్స్ స్వంతదారు. విలువైన ప్రాణం ; అతని భార్య, బిడ్డ జీవితాంతం ఎడారి జీవితం గడపాలి.

13 తేది మధ్యాహ్నం కస్తూరిదేవి విద్యాలయం పెట్రోల్ బంకు సెంటరు సమీపంలో రోడ్డు దాటుతుండిన ఒక మధ్య వయస్కురాలైన స్త్రీని టవున్ బస్ ఒకటి కొట్టగా పచ్చడైపోయింది. మెదడు కూడా బయటకు వచ్చింది. ఈ దారుణ దృశ్యం హృదయాన్ని వికలంచేసింది.

ట్రాఫిక్ పోలీస్ దండిగానే వుంటున్నది ; స్తంభాలలాగా నిలబడి వుంటున్నారు. కాని టవున్ బస్సులకు – ముఖ్యంగా ప్రైవేట్ బస్సులకు, వారంటే గడ్డిపరకతో సమానం. విధినిర్వహణ పట్ల శ్రద్ధా సక్తులు లేక పోవడమే కాదు, చేయిచాపే వారిని చూస్తే విలువేముంటుంది ? కొట్టుడు, తిట్టుడు పాత పద్ధతి ; అనాగరిక చర్య. కేసులు పెట్టి కఠినంగా వ్యవహరిస్తే పరిస్థితి కొంతైనా మెరుగు పడుతుంది. అసలు ప్రైవేటు బస్సులను రద్దు చేయడం అవసరం.

ఈ ప్రమాదాలు, చావులకు కేవలం వాహనాల వారిని, పోలీస్‌నే నిందించలేము. ద్విచక్రారూఢులు, పాదచారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించ గలగాలి. అది కూడా చాల ముఖ్యం. ఏమైనా, ట్రైనింగ్ పొందిన కరుకైన ట్రాఫిక్ పోలీస్ కావాలి ; వాహనాల రాకపోకలు క్రమబద్ధం చేయగలగాలి.

బొద్దులేని బావులు – బిడ్డ దుర్మరణం

నెల్లూరు సరస్వతి నగర్‌లో కాంట్రాక్టరు శ్రీ ఇనపాక వెంకురెడ్డి ఐదేళ్ళ ఇంటి ముందు వేరొకరి ఖాళీ స్థలములో బొద్దు లేకుండా నేలకి ఆనివున్న బావిలో పడి దుర్మరణం చెందారు. సాయంత్రం 4.30 గంటలకు కనపడకుంటే చుట్టుపక్కలంతా వెదికారట ; 5.30 కు శవం తేలివున్నదట. వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె. ఎన్నో ఆశలు పెంచుకున్న ఏకైక కుమారుడు ఆడుకుంటూ అమాయకంగా ప్రాణాలు కోల్పోతే ఆ తల్లిదండ్రులు ఎంతగా విలపించి పోతున్నారో గదా !

వేదాయపాళెం సెంటర్‌కు పడమర వైపు స్థలాల్లో ఒక చోట మనుషులు వాహనాల రాకపోకలు ఎక్కువగా వుండే ఒక చోట కూడా ఈ విధంగానే బొద్దులేకుండా ఒక బావి వుంది. మనుషులే కాదు, రిక్షా వంటి చిన్న వాహనాలు కూడా అమాంతం ఆ బావిలో పడిపోవచ్చు.

బావులకు బొద్దు కట్టకుండా మృత్యుబిలాలుగా వదలిపెట్టివున్న స్థలం స్వంతదార్లు నేరస్థులే అవుతారు. ఒక విధంగా విలువైన ప్రాణాలను హరించే హంతకులవుతారు. ఎక్కడెక్కడ ఇటు వంటి బావులున్నాయో, ఆ స్థలం గలవారు బొద్దులు కట్టించి అమాయక ప్రాణాలు హరీ అనకుండా చూడడం అవసరం.

మరణం

కవి, బహుగ్రంథకర్త, రిటైర్డ్ కాలేజి లెక్చరరు శ్రీ పిసుపాటి విశ్వేశ్వర శాస్త్రి తన 88 వ ఏట 19 తేది కన్నుమూశారు. ఆయనకు ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

శాస్త్రిగారు వి.ఆర్. కాలేజి ఫస్ట్ గ్రేడ్ స్థాయిని పొందిన 1944 లో తెలుగు ఉపన్యాసకులుగా చేరి 1966 వరకు 22 సంవత్సరాల పాటు పని చేశారు. ఆ పిమ్మట విద్యానగర్ ఎన్.బి.కె.ఆర్. కాలేజిలో ఐదేళ్ళు పనిచేశారు. ఆ తరువాత గ్రంథ రచనలో నిమగ్నులై వుండినారు. ఆయనకు "అభినవ నన్నయ" అనే బిరుదు కూడా వుంది. కొరవ 5 పేజిలో

శుభాభినందనలు



డాక్టరు పి. మధుసూదన శాస్త్రిగారు MS. FICS ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికై 25.1.92 తేది తిరుపతిలో జరుగు 33 వ రాష్ట్ర I.M.A. సమావేశము నందు పదవీ స్వీకారం చేస్తున్న శుభ సమయాన వారికి హార్థిక సుమాంజలులు.

CH JAGADEESH
C.V. KRISHNAIAH
contractor

P. HANUMANTHA RAO
J. KALADHAR

ఇండో నేషనల్ లిమిటెడ్, నెల్లూరు

టెండరు నోటీసు

ఇండోనేషనల్ లిమిటెడ్, నెల్లూరు మరియు తద ఫ్యాక్టరీలలో ఈ క్రింద కనపరిచిన వస్తువులు కొనుగోలు చేయుటకు ఆసక్తి కలవారు తమ సీల్డు టెండర్లను జనరల్ మేనేజర్ (పర్సనల్), ఇండోనేషనల్ లిమిటెడ్, 35, నుంగంబాక్కం హై రోడ్డు, మద్రాసు - 34 కు 5.2.92 తారీఖు లోపు మీ దరఖాస్తులు పంపవలెను.

నల్ల గోతములు	BLACK GUNNIES
డెంకా కాగితపు సంచులు	DENKA PAPER
లోటస్ గోతములు	LOTUS BAGS
కాగితపు చెత్త	PAPER SCRAP (ALL)
రఫియా సంచులు	RAFIA BAGS (ALL)
టెసిల్ సంచులు	TECIL BAGS (ALL)
చెక్క ముక్కలు	WOODEN SCRAP
పాలిథీన్ సంచులు	POLYTHENE PAPER
పాలిథీన్ చెత్త	POLYTHENE WASTE
హెచ్.డి.పి.ఇ. సంచులు (50 కిలోల సంచులు)	H.D.P.E. BAGS (50 KGS CAPACITY)

పై కనపరిచిన మంచివి మరియు చెడిపోయిన వస్తువుల తప్పక కొనుగోలు చేయవలయును. పై వస్తువులను వారముల వారిగా విధిగా తీసుకొని పోవలయును. పై వస్తువలు కొనుగోలు యందు ఆసక్తి కలవారు, పై కనుపరిచిన ఫ్యాక్టరీల "పర్సనల్ డిపార్టుమెంటు" వారితో సంప్రదించి SAMPLE పొంది, తమ సీల్డు టెండర్లను పై కనుపరిచిన చిరునామాకు పంపవలయును.

డిప్యూటి పర్సనల్ మేనేజర్

సహకార ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

రెడ్డి పరువు పెట్టింది. స్వంత బంధువర్గం లోప్లు తవ్వినా, కష్టపడి గెలిపించుకోగలిగారు. విష్ణు ఒక్క గోపురంలో మాత్రమే తెలుగుదేశానికి ఎప్పుడో దగిన స్థాయిలో లభించాయి. ఈ తాలూకాలో ఇప్పుడు కాంగ్రెస్ నాయకత్వం పెద్దగా పొవడంలోని లోపం కొట్టు వచ్చినట్లు కన్పించింది. పామంతు సుబ్బారెడ్డి గారికి రెండు ప్రక్కల మెగామాలున్నాయి. దేవకుమారరెడ్డిని నాయకునిగా అంగీకరించడానికి కోపూరు నైతికంగా సమ్మతించడం లేదు.

ఎమ్మెల్యేలలో నువ్వుల వెంకట రత్నం నాయుడు గారిని బాలి పరిస్థితి ! అయన స్వయంగా పోటి చేసిన పట్టణంలో పరిస్థితి తారు మారైంది. ఓడితే పరువు గంగ పాలౌతుందని భయంతో ఆఖరు నిముషంలో తనకు ప్రబల శత్రువైనప్పటికీ 'అనం శరణం గచ్ఛామి' అంటూ దిగి రావలసి వచ్చింది. అప్పటికే పట్టణంత నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన డైరక్టరు ముగ్గురు కావేటిలో ఆశ్రయం పొంది వుండినారు. అనం పెద్ద, సంజీవరెడ్డి గారి బొక్కంతో రామవారాయుణ రెడ్డి ఎవరి క్షణంలో తన వర్గాన్ని నాయుడు గారికి అప్పచెప్పారు కథ సుఖాంతమైంది.

నర్వేపల్లిలో సివి శేషారెడ్డి గారి వియ్యంకుడి ఎన్నిక క్రిందపడినా సై చేయి నాది అని చెప్పుకో దగ్గట్లు జరిగింది. శేషారెడ్డి అభ్యర్థికి 5, ప్రత్యర్థులకు 6 స్థానాలు లభించాయి. ఓట్లుకు 500 రూపాయలు రేటున 'పంచకమైంది ఇక్కడ. బస్సులు, కార్లు, ట్రాక్టర్లతో జనరల్ ఎలక్షన్‌లను తలపింప జేసింది. ముత్తుకూరులో మాజీ ఎమ్మెల్యే శ్రీ ఉదూరు రామకృష్ణారెడ్డి ధంకా బజాయించి గెల్చారు. వేమారెడ్డి వెంకట కృష్ణారెడ్డి గారు ముత్తుకూరు దారి మర్చిపోయారా ?

***

బ్యాంకు ఎన్నికకు సంబంధించి ఈ సారి అసలు పోటి వుంటుందా అన్నది సందేహం. స్టేలు, గీలతో నిల్చిపోయినవి. పోగా మిగిలిన రమారమి 180 సొసైటీలలో కనీసం 70 తమ ప్రక్కనే వుంటే తప్ప ఎవరూ ప్యానల్‌ను పోటికి పెట్టలేరు. పరిస్థితి చూస్తుంటే జిల్లా మొత్తం మీద తెలుగుదేశానికి నికరంగా 50 మంది తెలుతారా అన్నది అనుమానం కోట పొదరులు కుప్ప కూలిపోవడంతో ఆ వర్గానికి నైతిక బలం క్షీణించింది. నామకార్థంగా పోటి పెట్టామన్పించడానికి తప్ప. గెలవడానికి వారు పోటి చేయక పోవచ్చు.

***

కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి పేరు ప్రబలంగా విన్పిస్తుంది. ఆయనే తగిన అభ్యర్థి అన్నది కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయం కూడా !

ముఖ్యమంత్రికి సన్నిహితుడనే అర్హతతో పాటు, కార్యకర్తలకు గౌరవం ఇచ్చే సంస్కారం వున్న నాయకుడు వేమారెడ్డి. దివాలా స్థితి నుంచి బ్యాంకును కాపాడడానికి కరకుగా వ్యవహరించగల నిబ్బరమూ వుంది.

నేదురుమల్లి పద్మనాభరెడ్డి గారి పేరును ప్రస్తావనలోకి తెస్తున్నారు. పద్మనాభరెడ్డి ఎప్పుడూ పదవులాశించే వాడు కాదు. బండ చాకిరీ చేయరంలోని ఆయన జీవితం గడిచి పోతున్నది. జవార్తన రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన పై పర్మ్ ఓవర్ లోడ్ విపరీతంగా వుంది. అందువల్ల ఆయనీ పదవి ఆశిస్తాడని, ముఖ్యమంత్రి అభిప్రాయ పడతాడని అనుకోలేము. వెంకటరత్నం నాయుడి గారి అభ్యర్థిత్వం – సహకార ఎన్నికల్లో రాటు దేలిన ఒక వర్గం అయిష్టతకు దారి తీస్తుంది. తక్కిన పేర్లు పెద్దగా పరిగణనలోకి తీసుకోదగినవి కావు.

అయితే జవార్తన రెడ్డి అంత అన్నది వంచేపాం. 11 మంది డైరక్టర్లతో ప్యానల్ మాత్రం ప్రకటించి, వారిలో అభ్యర్థుడు ఎవరెవరి వివరి నిమిషం వరకు సస్పెన్స్ తో వుంచినా ఆశ్చర్యం లేదు. ఈ మార్గమనుసరిస్తే కాంగ్రెస్ వాదులకు దిని పెరగడంతో పాటు, తెలుగుదేశానికి దిందుకు కర్ణం అక్క కలుగుతుంది. ఏది ఏమైనా ఇప్పుడు బాల్ ముఖ్యమంత్రి కోర్టులో వుంది.

నెల్లూరు ముచ్చట్లు

(4 పేజీ తరువాయి)

శాస్త్రి గారు అనువాదాలు, స్వీయ రచనలు మొత్తం పదకొండు గ్రంథములు ప్రచురించారు. అందులో ''శ్రీ కాళిదాస కవితా వైభవం '' శ్రీ మదాంధ్రధ్యాత్మ రామాయణం, వచన కావ్యం ముఖ్యమైనవి. విశ్వేశ్వర శాస్త్రి మరణంతో నెల్లూరు ఒక కవి పండితుణ్ణి కోల్పోయినా. శాస్త్రిగారి కుటుంబానికి మా ప్రగాఢ సంతాపం తెలియజెస్తున్నాము.

నెల్లూరు బజారు

మొలగొలుకు 9672 (పాతవి)	3200/-
9672 (కొత్తవి)	2600/-
9674 (పాతవి)	3500.00
నువ్వులు	3000
బియ్యం 70కేజి	440/-

అమ్మకము

10 HP మోటారు పౌల్ట్రీ ఫీడ్ మిక్సింగ్ ప్లాంటు అమ్మకమునకు కలదు.

వివరాలకు
ఆంధ్రా బ్యాంకు,
యల్లాయపాళెం
వారిని బ్యాంకు వేళలలో సంప్రదించండి

ప్రకటన

నా క్లయింటు పిల్లుట్లు నుబ్రహ్మణ్యం నుండి నమాచారము పొందితెలియచేయునది. నెల్లూరు పట్టణములోని సింగరాజవారి వీధి, స్టోన్‌హౌస్ పేటలో గల Door No. W-6-280, Assesment No. 6410 ఇంటిలో నా క్లయింటు మేనత్త లేటునందుల అనసూర్యమ్మ నివసించుటకు O.S. 273/60 లో ఒంగోలు DMC వారు డిక్రీ ఇచ్చిరి. నివసించుటకు ఇచ్చిన ఆస్తియందు ఆమెకు చట్టవ్రకారం సర్వహక్కులు గలవు. ఆమె 21.12.91 చనిపోయినది. ఆమె 17.7.82 న వ్రాసి ఇచ్చిన వీలునామా వ్రకారం ఆమెకు గల అన్ని హక్కులు నా క్లయింటుకు సంక్రమించినవి. అక్రమ లాభము పొందు ఉద్దేశ్యముతో, నా క్లయింటు హక్కులను మధ్యవరచి, మొత్తం ఇంటిని యితరులు విక్రయించు వ్రయత్నము చేయుచున్నట్లు తెలిసినది. కమక ఆమెకు హక్కుగల అస్తిని ఎవరూ కొనుగోలు చేయవద్దనియు, అందుకు విరుద్ధముగ కొనుగోలు చేసిన వారికి చట్టవ్రకారం ఎటువంటి హక్కులు సంక్రమించవు అనియు తెలువడమైనది. ఆమెకు ఆ ఇంటిలో రెండు గదులు కావలసి చేయు ఇల్లు, ముందు వంచ, బావి, లెట్రిన్ ఉపయోగించు హక్కు, వరసందు ఉపయోగించు హక్కుగలదు.

S. SRINIVASA RAO

1444 భారి
వరి విత్తనం
మంచిది మా వద్ద వున్నవి
నెల్లూరు వెంకు రెడ్డి
పుట్లలమ్మ దేవాలయం దగ్గర, రేపాల

షాపు రూము అమ్మబడును

నెల్లూరు కావేటి విమల్ శిల్క్ హౌస్ వెనుక భాగంలో వున్న షాపు రూము అమ్మబడును.

వివరములకు
ఫోన్ : 25164

వేలం ప్రకటన

కాలవరిమితి గడిచినప్పటికి విడిపించని పద్దలు

1. శ్రీ ధర్మిచంద్ పాన్ బ్రోకర్స్, పి.బి. యల్. నెం. 11రు, దోరు నెం. 177 బజారువిధి, తిరుపతి వారి తాలూకు కాలవరిమితి గడిచినప్పటికి విడిపించని 1.7.90 నుండి 31.12.90 వరకు గల నెం. 1215 నుండి 3381 వరకు గల పద్దులు 10.02.92 వ తెదిన ఉదయం 10.00 AM నుండి దోర నెం. 177, బజారువిధి, తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

2. శ్రీమతి శాంతి కవర్, పాన్‌బ్రోకరు, పి.బి.యల్. నెం. 82 రు, దోరు నెం. 177 బజారువిధి, తిరుపతి వారి తాలూకు కాలవరిమితి గడిచినప్పటికి విడిపించని 11.7.90 నుండి 26.12.90 వరకు గల నెం. 1783 నుండి 2126 వరకు గల పద్దులు 10.2.92 వ మధ్యాహ్నం 2.00 P.M. గంటల నుండి దోర నెం. 177, బజారువిధి, తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

3. శ్రీ ధర్మిచంద్ శాంతి కవర్‌చారది, పాన్ బ్రోకరు, పి.బి.యల్. నెం. 89 రు దోరు నెం. 177, బజారువిధి, తిరుపతి వారి తాలూకు కాలవరిమితి గడిచినప్పటికి విడిపించని 25.7.90 నుండి 3.1.91 వరకు గల నెం. 3408 నుండి 4162 వరకు గల పద్దులు 11.2.92 వ తెది ఉదయం 10.00 AM గంటల నుండి, దోరు నెం. 177, బజారువిధి, తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

4. శ్రీ ధర్మిచంద్ తనన్స్ పాన్ బ్రోకర్స్, పి.బి.యల్. నెం. 78 రు, దోర నెం. 177 బజారువిధి, తిరుపతి వారి తాలూకు కాలవరిమితి గడిచినప్పటికి విడిపించని 12.7.90 నుండి 2.1.91 వరకు నెం. 4830 నుండి 5554 వరకు గల పద్దులు 11.2.92 వ తెది మధ్యాహ్నం 2.00 PM గంటల నుండి దోరు నెం. 177, బజారువిధి, తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

కె.వి. రామకృష్ణారావు
ప్రభుత్వము నియమించిన వేలము రాత
నెం. 11/268, సంతపేట



☆ ఉత్తరక్రియలు ☆



ఈదూరు రామసుబ్బారెడ్డి గారు

14.1.92 తేది స్వర్గస్థులైనారు

పెద్దకర్మ

30.1.92 తేది ఉదయం ఇందిరా కాంగ్రెస్ భవన్ ప్రక్కన మా స్వగృహమున జరుగును. బంధు మిత్రులు తెలియగోరుతున్నాము.

ఐ. కమలమ్మ – భార్య, మరదలు – డా.కె. రాజమ్మ, MD

కుమారులు – కోడళ్ళు

ఐ.వి. రఘునాధరెడ్డి – రాధారాణి
ఐ. విశ్వనాధరెడ్డి – లక్ష్మి
ఐ. గోపీనాధరెడ్డి – శారద
ఐ. శేషాద్రి రెడ్డి MD – పాట్రీషియా

కుమార్తె – అల్లుడు

జె. వసుంధర - జె.జె. రెడ్డి

మనుమలు - మనుమరాండ్రు

శ్రీనత, నవీష్, ప్రవీణ, రాము, రాజ, సౌమ్య, శిల్ప, సౌమ్య, అశోక్, రాధిక.



బాడుగకు కావలెను

సాయంత్రము అరుదుగు 8 గంటల నుండి రాత్రి 10 గం. వరకు ఉండుటకై రూ. 200/- 250/- ల మధ్య నెలసరి బాడుగకు గది అద్దెకు కావలెను. ఆసక్తి గలవారు తమ చిరునామాతో కార్డు ద్వారా సంప్రదించండి.

పోస్టు బాక్స్ నెం. 47
అవారి వీధి, నెల్లూరు - 524 001.

శ్రీ వత్సలా జ్యోతిష్య నిలయం

వేదగిరి సీతారామాచార్యులు
వవ్వేరు, బుచ్చిరెడ్డిపాళెం మండలం

N.C. లహరి, B.V. రామన్, క్రిష్ణమూర్తి పాయన మొదలగు 12 సిద్ధాంతముల ప్రకారము కోరిన విధమైన జాతకములు చూడ బడును. ముహూర్త, వాస్తు, అన్నిరకముల శాంతులు, యంత్రములకు సంప్రదించండి.

విజయవాడ సబ్ కోర్టులో

(P) OS 43/91

Between

State Bank of India, Labbipeta, Vijayawada 19 10, rep. by Branch Manager ---- Plaintif

M/s. Veenus Engineering Works, Vijayawada, rep.by its Managing Partner + others --- Respondents

D2 : Allo Mohanareddy, S/o. Nagireddy, Business.

Pro, Veenus Engineering Works, Mogalraja puram, Vijayawada

యీ నెంబరు లో 2 వ ప్రతివాదికి వా నోటీసులుపర్యాయములు చేసినను. తీసుకొనక నిరాకరించుచున్నందున. సబ్‌స్టిట్యూటెడ్ పేపరు పబ్లికేషన్ ద్వారా ది. 30.1.92 కి వాయిదా వేసినారు. గనుక మీకు ఆక్షేపణ యుండిన యెడల 11 గంటలకు తెల్పుకొనేది లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

తుర్లపాటి హనుమంతరావు
వాది తరఫు అడ్వకేటు

నోటీసు

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ముత్తుకూరు మండలం, సర్వేపల్లి విట్ V మజరా పోలంరాజాగుంటలు కాపురస్తుడు పాపారెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు S/o. వెంకట శేషారెడ్డి గారికి భార్య లక్ష్మీప్రసన్న, ఒక మైనరు కుమారుడు శివచరణ్ ఉన్నారు. యీ విషయములు మరుగుపెట్టి రెండవ పెండ్లి చేసుకొనే ప్రయత్నములో వున్నారట. పైగా సర్వే నెం. 2754, 505 ఆ గ్రామంలో 9 - 82 + 3 - 67 లలో మైనర్ కుమారునికి 1/4 భాగం వున్నది. పై కనుపరచిన పిత్రార్జితపు ఆస్తిని అతని తండ్రి దుష్పలహాల ప్రకారం, దురుద్దేశ్యముతో అన్యాక్రాంతము చేయుచున్నట్లు తెలియుచున్నది. అది పిత్రార్జితపు ఆస్తి,కనుక అట్టి అన్యాక్రాంతములు చెల్లనేరవని యిందుమూలముగా ఎల్లరకూ తెలియచేయడమగుచున్నది.

వి. మాధవరావు
అడ్వొకేటు, నెల్లూరు.

శివారెడ్డి పద్యాలు

పంజాబ్ ఎన్నికలు

ఎన్నికలో లేవు ఏ పార్టీ నెగ్గుర్తి
ఎవడు కాను గద్దె యెక్కుతాడు
నిజము బయట బెడితే నిష్ఠూరమొస్తుంది
లేని పోని తంటు దేనికంటు !

రాన్కమేమి గాదు, రంగంలో దగనీండి
ఇంతో అంతో వుంది యింకా క్రైము,
రోజురోజుమార్పు రోయింపు
తర్వాపే
ఎవరు గెల్చి చేసెదేమిలేదు !

కాంగిరేసు గెలుపు ఖాయమ్ము నిజమౌర్తి
ఎక్కడున్న దానికెదురులేదు,
కదువుమంట కొర్ది కక్కుర్తి బడుకారు
బారబట్టుకారు బయటుజేరి !

కత్తిగట్టకండి కాంగ్రెసు పార్టీపై
కాలుదువ్వకండి కల్బులో కాయ్
నీతినిష్ఠకగ్గి స్వాతంత్ర్యమొద్దార
దాహం మెక్కువైందిదారి పొడుగు !

ఎన్నికలను గూర్చి ఏమైందియెట్లుంది
బయట పెట్ట మంచు బాధీకండి,
హెల్లు చెప్ప దిండి ఏను పేపరు జారి
వారమైంది, రైపు భారమైంది !

సంతోష వార్త

మాజీ ముఖ్యమంత్రి మర్రిచెన్నారెడ్డి
తాను నేడు రాజస్థానమునకు
గవర్నరంట, పి.వి. కావలెనను కుంటె
రాని లేంది,మనకు లేని లేంది !

ముఖ్యమంత్రి

ఏదేదో వింటున్నా
లేదు బాధ దానమనకు లేశము గూడా
గోడురుగప్పులు పొరలే
రోదన తెరమాటు ఎందరో
మహనీయులు.

పదవినిన్ను విడిచి కదలి పోనె పోదు
పైమిస్టు పి.వి. పాలిటిక్స్
కవికి నాకు కొత్తగాదు ఛీఫ్ మినిస్టు
అది నుండి వారి ఆశయాలు

పినాకినీతీరం

(2 పేజి తరువ)

కాంగ్రెస్ వంటి మహాసంస్థ కప్పల తక్కెడ పార్టీగా రూపొందడం అవమానకరంగా వుంటుంది. నికార్సయిన కాంగ్రెస్ వాది, స్వాతంత్ర్య సమరయోధుడు, నిలకడ నిజాయతీలకు ప్రతీక అఖండ మేధావి అయిన ప్రధాని పి.వి.కి చెప్పదగిన వారం కాదు గదా !

విశ్వేశ్వర శాస్త్రిగారు

శ్రీ పిశుపాటి విశ్వేశ్వర శాస్త్రిగారు కాలధర్మం చెందారు. సంతాప ప్రకటనలన్నిటిలో ముఖ్యంగా రాజకీయవాదులకు సంబంధించిన వాటిలో – ప్రతి మరణము 'దిగ్భ్రాంతి' కల్గించినట్లు, నాకు శాస్త్రిగారి మరణం కల్గించలేదు. ఆయన మధుర మాగిన పండు; రాలిపోయాడు ; ఇహలోకంలో తాను చేయవలసిన, చేయదగిన పని ఏదీ లేదని భావించి దాటుకున్నారు. గురువుగా, భేషజంలేని వుద్దండ పండితుడుగా, పుత్రముడుగా ఆయనంటే భక్తి గౌరవాలు కలిగినవాణ్ణి కాబట్టి మనస్సు కలుక్కుమంటుంది.

ఆయన వేషాన్ని బట్టి, సౌమ్యత నిరాడంబరతలనుబట్టి సనాతనుడైన ఛాందసుడని, బూజు పట్టిన పాత అభిప్రాయాలు గల వాడనే అభిప్రాయం చూపరులకు కలిగేదిగాని, ఆయన అటువంటి అలౌకికుడు కాదు ; అంతసనాతనుడూ కాదు. కాలేజిలో తెలుగు పాఠం అద్భుతంగా చెప్పేవాడు. ధరణి కోట వారివలె చురకలు గిరకలు లేకుండా, దర్భావారివలె భాషా సాంప్రదాయ పరంగా అంత వుదారుడుకాకుండా చక్కగా సుబోధకంగా చెప్పేవారు. పాఠంలో శృంగారాది విషయాలొస్తేపర్య సభ్యతా సంస్కారాలు పాటిస్తూనే విడమరచి రసరంజితంగా చెప్పడంలో , క్లాసులో విద్యార్థినులు వున్నారని కూడా అనుకునే వారుకాదు.

అప్పటికి ప్రిన్సిపాల్‌గా కె. సచ్చిదానందం గారు వచ్చి చార్జ్ తీసుకోలేదు. పాత ప్రిన్సిపాల్ ఎం.ఎస్.రాఘవన్ గారే కొనసాగుతున్నారు. కాలేజి పాత భవనం పోర్టికోవద్ద వున్న గదిలో విశ్వేశ్వర శాస్త్రిగారి తెలుగు క్లాసు జరుగుతున్నది. సనాతనత్వం వుట్టిపడేట్లు వుండే వారు కాబట్టి విద్యార్థులు క్లాసులో ఆయన్ను అల్లరి చేసేవారు. ఒక రోజు క్లాసు జరుగుతుండగా ఒక విద్యార్థి లేచి శాస్త్రిగారిని వుడకాడిస్తున్నాడు. రాఘవన్ గారు క్లాసు గది గుమ్మం వద్ద పొంచి వుండినారేమో, ఒక్క వురుకున లోపలికి ఆ విద్యార్థిని పట్టుకొని, తక్కిన విద్యార్థులను మందలించిపోయారు. అల్లరిచేసిన ఆ విద్యార్థి తర్వాత ఇంజనీరింగ్ పాసై, రోడ్లు భవనాల శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా రిటైరయ్యాడు. ఇంత జరుగుతున్నా శాస్త్రిగారు మాత్రం ఆ సంగతే పట్టించుకోకుండా, తొణకకుండా పాఠం చెప్పుకుంటూపోతూనే వుండినారు.

నేను తెలుగు క్లాసుకు పోయేవాణ్ణి కాదు ; రాజకీయాలలో పడి ఏ క్లాసుకూ సక్రమంగా పోయేవాణ్ణి కాదనుకోండి. పరీక్షలకు ముందు సెలవులలో విశ్వేశ్వర శాస్త్రిగారి ఇంటికిపొయ్యాను – జరిగిన పోర్షన్లను గూర్చి తెలిసికోడానికి, తెలియనవి చెప్పించుకోడానికి. ''నీవు నా క్లాసు విద్యార్థివా ?'' అంటూ ఆయన ఆశ్చర్యంగా అడిగారు ; రెండు మూడు రోజుల్లో తెలియనివన్నీ చెప్పేశాడు.

ప్రతి విద్యార్థికీ ప్రాథమిక పాఠశాల మొదలు కాలేజి స్థాయి వరకు చదువులలోనే కాదు, అన్ని రంగాలలో అన్ని సంఘటనలను సంబంధించిన జ్ఞాపకాలు. అందులోనూ చిన్ననాటి జ్ఞాపకాలు వృద్ధాప్యంలో కూడా అప్పుడే జరిగినవిగా జ్ఞాపకం వుంటాయి. కీర్తిశేషులు విశ్వేశ్వర శాస్త్రికి నా భక్త్యంజలి.

ఎన్‌వి

దనియాలు

(2 పేజి తరువ)

వస్తుంది. నీటి ఎద్దడిని తట్టుకోగలదు. నూనె శాతం 0.3 % .90 నుంచి 100 రోజుల వ్యవధి. హెక్టారుకు 600 నుంచి 700 కిలోల విత్తనాన్ని పొందవచ్చు. కో- 1, కో -2, రకాలను తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కోయంబత్తూరు కేంద్రం నుంచి 1981, 1982 లో విడుదల చేశారు.

గుజరాతు దనియం - 2

అధిక దిగుబడినిచ్చేరకం. ఉపశాఖలు ఎక్కువ. ఆకులు చిక్కగా వుంటాయి. పుష్పగుచ్ఛాలు పెద్దవి. దనియం కోలగా అనువు. గింజ పెద్ద సైజు. మొక్కలు నేల మీదకు వాలకుండా నిటారుగా వుంటాయి. పంట కాలం 110 నుంచి 115 రోజులు. హెక్టారుకు 1500 కిలోల దిగుబడినిచ్చే ఈ రకాన్ని గుజరాత్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి జునాఘడ్ కేంద్రం నుంచి 1985 లో విడుదల చేశారు.

ఆర్. సి. ఆర్. - 41

ఇది రాహూరి వ్యవసాయ విశ్వవిద్యాలయం వారిచే 1988 లో విడుదల చేయబడింది. నీటి సౌకర్యం వున్న ప్రాంతాలకే పరిమితం. విత్తనాలు గుండ్రంగా, చిన్నవిగా వుంటాయి. మొక్కలు పొడవుగా, నిటారుగా వుంటాయి. విత్తనాల్లో నూనె 0.25 శాతం వుంటుంది. కాండం బుడిపెల తెగులును, వడలు తెగులును తట్టుకుంటుంది. ఐతే, దీర్ఘకాలిక రకం. పంట వ్యవధి 130 నుంచి 140 రోజులు. హెక్టారుకు 1200 కిలోల దిగుబడినిస్తుంది.

రాజేంద్ర

దీనిని కూడా రాహూరి వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు 1988 లో విడుదల చేశారు. అధిక దిగుబడినిచ్చే సామర్థ్యం ఉంది. 100 రోజుల పంట వ్యవధిలో హెక్టారుకు 1200 నుంచి 1400 కిలోల దనియాలను పొందవచ్చు. మొక్కల ఎత్తు మధ్యస్థం. అంతర పంటగా అనువైనది. విత్తనాలు నాణ్యంగా, ఎక్కువ నూనె కలిగి ఉంటాయి. కాయదొలిచే పురుగు నుంచి తట్టుకుంటుంది.

స్వాతి

దీనినే ఇంతకు ముందు సి.యస్ -6 అని పిలిచే వారు. దీనిని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు 1989 లో విడుదల చేశారు. 80 నుంచి 90 రోజుల పంట కాలం. స్వల్పకాలిక రకం కింద చెప్పుకోవచ్చు. హెక్టారుకు 885 కిలోల దిగుబడినిస్తుంది. ఆలస్యంగా విత్తేందుకు అనువైన రకం. బూజు తెగులును తట్టుకోగలదు. నూనె శాతం 0.3 %.

సాధన

దీన్ని కూడ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం 1989 లో విడుదల చేసింది. అధిక దిగుబడి రకం. వర్షాధారానికి అనువైనది. దనం పిల్చే పురుగును, పేను బంకను తట్టుకుంటుంది. దీన్ని ఇంతకు ముందు సి.యస్. - 4 అని వ్యవహరించేవారు. 95 నుంచి 105 రోజుల పంట కాలంలో హెక్టారుకు 1025 కిలోల దిగుబడినిస్తుంది. నూనె శాతం 0.20.

కో - 3

దీనిని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు 1991 లో విడుదల చేశారు. అధిక దిగుబడినిచ్చేరకం. కొత్తిమీరకు, దనియాలకు కూడా అనువైనది. విత్తనం మధ్యస్థ సైజులో వుంటుంది. వడలు తెగులు దీనికి ఎక్కువ. విత్తనాలు గోధుమ, పసుపు రంగులలో ఉంటాయి. 0.4 శాతం నూనె ఉంటుంది. 90 రోజుల పంట కాలం. హెక్టారుకు 640 కిలోల దిగుబడి. ఇవిగాక కోయంబత్తూరు నుంచి సి.యస్. 287, లామ్ నుంచి సి.యస్ - 2, జాబ్ నెర్ నుంచి ముడి - 20 అనే రకాలు పేరు పొంది, విడుదలకు సిద్ధంగా వున్నాయి.

అదను ఎరువులు

దనియపు పంట పండించేందుకు హెక్టారుకు 10-12 కిలోల విత్తనం కావాలి. సంవత్సరం లో రెండు పంటలు పండించుకోవచ్చు. ఖరీఫ్ (జూన్ –జులై) తరువాత రబీ (అక్టోబరు – నవంబరు). పొలం దున్నేటప్పుడు హెక్టారుకు 10-15 టన్నుల కంపోస్టు వేయాలి. 30 : 40 : 20 కిలోల నత్రజని, భాస్వరం, పొటాష్‌లను ఇచ్చే రసాయనిక ఎరువులను వాడాలి.

పంచాంగం

తేది 26 రిపబ్లిక్‌డినోత్సవము

జనవరి నెల తిథులు

పుష్య బహుళ

తే 25 శని షష్ఠి సాం. గ. 3.40 వ
తే 26 ఆది సప్తమి సా. గ. 2.25 వ
తే 27 సోమ అష్టమి సా.గ. 2.20 వ
తే 28 మంగళ నవమి సా.గ. 2.50 వ
తే 29 బుధ దశమి సా. గ. 2.55 వ
తే 30 గురు ఏకాదశి సా. గ. 3.50 వ
తే 31 శుక్ర ద్వాదశి సా.గ. 5.20 వ

స్వయంపాకుల శ్రీనివాసులు
ఎం.ఏ

స్వామియే శరణం అయ్యప్ప

అయ్యప్ప లక్కీ డ్రా

శ్రీ స్వామి అయ్యప్ప లక్కీ డ్రా తే, 26.1.92. తేది నెల్లూరు బాలాజీనగర్ త్యాగరాజ కళ్యాణ మండపం రామాలయంలో శ్రీ అయ్యప్ప భక్తుల సమక్షంలో జరుగుతుంది.

సాయంత్రం 4 గంటలకు - పూజ, భజన కార్యక్రమాలు. 6 గంటలకు. నాకు కొండంత అండగా నిలిచిన శ్రేయోభిలాషులకు సన్మానము జరుగుతుంది. భక్తులు ఎల్లరు విచ్చేసి కార్యక్రమమును జయప్రదమొనర్చప్రార్థన.

సదా అయ్యప్ప భక్తుల సేవలో



తన్నీరు చలపతి స్వామి
శ్రీ సుందరీ క్లాత్ మార్టు, కాపువీధి, నెల్లూరు

అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకొంటున్న - చంటి

ఈ చిత్రంలో ఏడు పాటలున్నాయి. ఎత్తుకుంటానే పాటల సంగతి ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే, ఈ చిత్రంలోని అన్ని విషయాలూ ఒక ఎత్తయితే ఈ పాటలు – వీటి సంగీతం మరో ఎత్తు కాబట్టి వేటూరి, సాహితి ప్రాసని పాటలు అర్థవంతంగాను భావగాంభీర్యంగాను వున్నాయి. స్పీడుగా, గడబిడగా పరుగెత్తే ఇంగ్లీషు బ్యూమ్బుతోరణం కోసం అర్థం లేని పదాలతో కూడుకున్న మూసధోరణి పాటలకు యివి భిన్నంగా వున్నాయి. ఈ చిత్రంలోని పాటలు, పాత్రల స్వభావాలను వివరిస్తూ, కథను నడిపిస్తాయి. ఈ పాటలకు ఇళయరాజా మధురమైన బాణీలు కూర్చారు. బాలు సున్నితం నుంచి మధురంగా జాలు వారి శ్రోతలకు వీనుల విందుచేశాయి. ''పావురానికి, పంజరానికి పెళ్ళి చేసే పాడు లోకం''–ఈ పాట చాలా అర్థవంతంగా సాగుతుంది. అలాగే జమీందారు అమ్మాయి రజస్వల అయిన సందర్భంగా '' లేకులు విరిసిన సిరిమల్లి'' - అంటూ పాట నడుస్తుంది. రజస్వల కావటమంటే మొగ్గ పువ్వుగా వికసించ మన్న భావన స్ఫురింప జేస్తుంది. జమీందారు అమ్మాయి పల్లెటూరి ప్రకృతి అందాన్ని ఆరగిస్తున్నప్పుడు ''ఏవే వే అందాలు ఏవేవో రాగాలు'' –అనే పాట ఆపసందు విందుకు భాగస్వామి అవుతుంది.

చంటి అంటే చంటి బిడ్డలా అమాయకురాలన్న మాట. అతని స్వభావాన్ని "జాబిల్లికి వెన్నెలకి వున్నదినవున్నమిలి''– అంటూ వెల్లడి చేస్తుంది. తాను ప్రేమించి వివాహమాడిన చంటి తనకు దూరమైనప్పుడు జమీందారు అమ్మాయి నిలువెత్తు నిరాశతో''ఓ ప్రేమా !ఓ ప్రేమా ! ప్రేమిస్తెచావేవా ''- అనిపాడిన పాట అమె వియోగధారంలో భాగం పంచుకుంటుంది.

ఈ పాటల రుూళ్ళాల విలువను శె. రవీంద్రబాబు ఫోటోగ్రఫీ చాలా వరకు పెంచి హైప్ అనిపించుకుంది. సత్యమూర్తి మాటల తీరు సన్నివేశాలకు బిగువు తూర్చింది. పాటలు, సంగీతం విషయం వదిలేసి ఇక ఇతర విషయాలకు వస్తే అనలు ఈ చిత్రం కథ తెలుగువారిది కాదు. తమిళం నుంచి ఖరీదుకు తెచ్చుకున్నారు తమిళంలో "చిన్నతంబి" పేరుతో తయారైన దాన్ని కె.యస్.రామారావు తెలుగులో "చంటి" పేరున చిత్రం నిర్మించారు. దీని కథ ఒక మామూలు ప్రేమయుద్ధం కథ. నందిని (మీనా) అనే జమీందారు అమ్మాయి తనకు బాడిగార్డుగా వున్న అనామధేయుడు చంటి (వెంకటేష్) అనే కుర్రవాణ్ణిప్రేమిస్తుంది. ఇంట్లో తన ముగ్గురు అన్నలకు తెలియకుండా చంటి చేత మెడలో పసుపుతాడు కట్టించుకుంటుంది. అది తెలుసుకున్న అన్నలు ఆమెను గృహనిర్బంధంలో వుంచుతారు. చంటిని ఆ జమీందారి నుంచి తరిమేస్తారు. తనే జీవితానికి అతనే అర్థంగా, పరమార్థంగా భావించిన నందిని అతని దూరాన్ని భరించలేక ఆత్మహత్యకు చేరువవుతుంది. దానితో కళ్ళు తెరుచుకున్న అన్నలు చంటిని ఆ ఇంటి అల్లుడుగా అహ్వానిస్తారు. వియోగం తర్వాత సంయోగం ప్రేమికులకు మధురంమధురం. ఇంతే కథ.

కథ కంటే కథనం బాగుంది. దర్శకుడు రవిరాజా పినిశెట్టి కథను వేగంగా పట్టుసడలకుండా నడిపించారు. ముఖ్యమైన చంటి, నందిని పాత్రలను అందరినీ ఆకర్షించే విధంగా మలిచారు. మామూలు రొటీన్ పాత్రల్లా కాక చంటి పాత్ర కొత్త తరహాలో కనిపిస్తుంది. వెంకటేష్ ఈ పాత్రకు జీవం పోసి తానొక మహానటుడుగా జీవించారు. అలాగే మీనా చిలిపిదనం, చురుకుదనం కలబోసుకున్న పదహారేళ్ళ పరుచు నందినిగా పూర్తి న్యాయంచేకూర్చింది. మంచి భవిష్యత్తు వున్న నటిగా చెప్పొచ్చు తర్వాత జమీందారి పెద్ద అన్నగా నాజర్ చక్కగా నటించారు. బ్రహ్మానందం, అల్లురామలింగయ్య ధీరంబరం రేచీకటి కథతో బాగా నవ్వించారు.

పాటల మాధుర్యం, కథనా వైభవం, దర్శకప్రతిభలతో చిత్రం అలరారుతూ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది.

చిత్రసమీక్ష

**

గ్రిద్దలూరు గోపాలరావు



శ్రీ విజయవాడ సబ్ కోర్టులో

(A2) OS 156/81 IA 2931/87 IA 2282/89

Between: Andhra Bank, Guduru పెదిసనరు (వాది)

and

7. Gogineni Satya Kumari, w/o. late Kumar Raja

8. Gogineni Lavanya, D/o. late kumar raja

మై.గా. తల్లి సత్యకుమారి.

9. K.U. UshaRani, w/o. K.U. Sargunam

10. S. Prameela Rani, w/o. Butchibabu. Shaw mahal, Manikonda, Gannavaram DMC.

7 to 10 Respondents

పై నెంబరు పిటిషన్ పైన తెలిపి 7 to 10 రెస్పాండెంట్లకు Notice నిమిత్తం ది. 26.2.92 వ తేదికి వాయిదా వేసినారు. కనుక పైన తెలిపిన 7 to 10 రెస్పాండెంట్లు వాయిదా రోజు వుదయం 10 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరయి వారికి గల ఆక్షేపణలు తెలుపవలయునని తెలియ చేయటమయినది.

- K L Prasad
Advocate for Petitioner

ప్రకటన

నరసారావుపేట అడిషనల్ సబ్ జడ్జి వారి కోర్టులో

OS 84/90

ఇండియన్ బ్యాంక్, హైదరాబాద్.....వారి ప్రియదర్శిని జిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ –రెప్రజెంటెడ్ బై మేనేజింగ్ డైరక్టర్.

నోటీసు

M/s. ప్రియదర్శిని జిన్నింగ్ మిల్స్ లిమిటెడ్, రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ డైరక్టర్ జి. తిరుమల్.

M. రవీంద్ర నాదబాబు S. వీరా రెడ్డి, వేమూరి బుచ్చయ్య, M. మోహన రెడ్డి, N. క్రిష్ణమోహన్, C.K. రాజు.

వాయిదా 3-2-91

వారి మీ పరంగా దావా వేసినందున మీకు నోటీసు నిమిత్తం

3-2-91 వ తేది వాయిదా అయివున్నది. ఆ రోజు ఉదయం 10.30 గం. సదరు కోర్టులో హాజరు పడి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

GLV Ramana murthy
Advocate

జమీందారు
సంవత్సర చందా రూ.75/-
అర్ధ సంవత్సర చందా రూ. 40
విడిప్రతి 1.50

వేలం ప్రకటన

తెనాలి ప్ర. సబార్డినేటు జడ్జి కోర్టులో
OS 34/88 EP 72/91
Between :
కొంగర ఉమామహేశ్వరరావు DHr
(ఎదిరి)
కొల్లూరు బసన పున్నమ్మ JDr

కోర్టు ప్రకటన

వాది యీ నెంబరు డిక్రీ బాకీ ప్రతివాది తాలూకు దిగువ షెడ్యూలు స్థిరాస్తిని వేలంకు తీసుకరాగా కోర్టు వారిచే తేది 13.2.92 పగలు 10.30 ని.లకు మొదలు వేలం వేయబడును. సదరు వేలంలో అందరూ వేలం పాట పాడుకొన వచ్చును.

షెడ్యూలు

గుంటూరు డి. తెనాలి సబ్ డి., తెనాలి మునిసిపల్ 3 వ వార్డు ఒకటవ బ్లాకు, T.S No. 21, 22, 125 చ. గజములు స్థలము సరియగు 104-56 చ.మీ. అందులోని డాబా యిల్లుకు గల వార్డులు :

తూర్పు : తవ్వా నరసింహులు మరియు పోలాబ్ది వాగేశ్వరరావు
దక్షిణం : వన్నవేసిన సీతారామాంజనేయులు
పడమర : ఆకుల వారి వీధి
ఉత్తరం : మునిసిపల్ రోడ్డు

యీ వార్డుల మధ్య గల రెండతస్తుల Terraced Building

N.B: EC దాఖల తేది. 26.12.90. యీ నెంబరు JDr. శ్రీ కొడాలి పాయి ప్రసాద్ పేర రూ. 46,500/- ల్కు నెలకి రూ. 100/- కు రూ. 1.50పైసలు చొప్పున పాలు పరి కాంపౌండు వడ్డితో తిరిగి తీర్చులాగున ఆస్వాదినవు 15 చ.గజాలు లెక 12.54 చ.మీ.లు అందలి గ్రౌండు ఫ్లోరు కొట్టు వరకు తాకట్టు అయి వున్నది. సదరు తాకట్టు యీ నెంబరులో ఇప్పు అయిన దానికి పూర్వమే అయివున్నందున, యీ వేలము సదరు బాకీకి లోబడి వేలం కావలసియున్నది. EC దాఖల యితర అన్యాక్రాంతములు యేమిన్నీ లేవు. మిగిలిన 110 చ. గజములు అందరి డాబాకు సంబంధించిన యావత్తు అస్తి పై యెట్టి అన్యాక్రాంతములు లేవు. సదరు అస్తి యీ నెంబరు JDr కు చెంది, సర్వ సంపూర్ణ హక్కు, దస్తుములలో వున్న అస్తి అయి వున్నది.

డిక్రీ హోల్డరు రు. 1,00,000-00
అమాంతమ్మత్తు రు 3,00,000-00
వేలం వాయిదా తేది. 13.2.1992
పరిదరోపాయంగ్ 20.2.1992

యస్. రామారావు
డిక్రీహోల్డరు తరపు అడ్వకేటు

రథంబులనుమరలించుము..

హైదరాబాద్ చలో అన్న నిర్మాతలే మార్చి, ఏప్రిల్ మాసాలలో మన రథంబులను మరలించుము అనక తప్పదని, ఇది వరకటి లాగే ముద్రాసులోని మూటింగులు ముమ్మరంగా సాగుతాయని చాలా మంది నోట వినిపిస్తోంది. కొందరు నిర్మాతలు ముద్రాసు స్కూళ్ళలోను, కాలేజిలలోనూ తమ పిల్లల సీట్లకు అప్పుడే ప్రయత్నాలు ప్రారంభించారు. కొత్త కేంద్ర బడ్జెట్‌లో వినోదపు పన్ను భారతదేశమంతటా ఒకే తీరున ఉండేలా పర్తించబడనుందట ఇప్పుడు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో తీరున ఉండడం అందరికీ తెలిసిందే కదా ! ఈ విధానంలో రాయితీలకు, మినహాయింపులకు అస్కారం ఉండదు. ''హమ్మయ్య నల్గిదలకు ఆశ పడి హైదరాబాద్ వెళ్ళి బోల్డు డబ్బు అదనంగా ఖర్చు చేశాం. సదుపాయాలూ అంతంత మాత్రమే. మద్రాస్ అన్ని విధాలా మంచిది '' అని హర్షాన్నివెలిబుచ్చుతున్న వారెందరో ! ఏమౌతుందో చూద్దాం.

తండ్రిని మించలేని హీరో

గత పంపత్సరం నాగార్జున నటించిన హాలుగు చిత్రాలలో ఏ ఒక్కటి చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. ఆయన తండ్రి ఎ.ఎన్.ఆర్. నటించిన "పితామమయ్య గారి మనమరాలు" సంచలనం సృష్టించింది. ఈ ఏడు పూర్వార్ధంలో నాగార్జున నటించిన "కిల్లర్ "ఆయన పావులారిటిని మరింత 'కిల్' చేసింది. కాగా అక్కినేని నటించిన ప్రాణదాత గురించి చాలా మంచి రిపోర్టులు వస్తున్నాయి. ఎందుకు నాగార్జునకు ఇలాంటి దశ పట్టింది ? చక్కని కథ, చక్కని పాత్ర అయితేనే అంగీకరిస్తానని నాగార్జున ప్రేక్షకుల అంచనాలను ఎందుకు తలక్రిందలు చేస్తున్నాడో. ఆత్మావలోకనం చేసుకోవలసిన సమయం ఆసన్నమైంది.

మద్రాసు సినిమా వార్తలు

సెన్సార్ ద్వంద్వ వైఖరి వల్ల 10 లక్షల నష్టం.

"రథపతి" తమిళ చిత్రానికి ఒక్క కట్ లేకుండా పర్టిఫికేట్ ఇవ్వడం జరిగింది. కాని తెలుగు డబ్బింగ్ చిత్రానికి అదే సెన్సార్ కార్యాలయం కొన్ని కట్స్ సూచించింది. చివరికి రివైజింగ్ కమిటీకి చూపించి పర్టిఫికేట్ పొందడం వల్ల చూపించి విడుదల చియడంలో కొంత జాప్యం అనివార్యమైంది. అందువల్ల నిర్మాత డాక్టర్ ఆర్.వి.రావుకు దాదాపు 10 లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. తమిళ శె. విశ్వనాథ్ దర్శకత్వంలో నిర్మించిన "స్వాతికిరణం" త్వరలో విడుదల వుతుంది.

ఎస్. రాజేశ్వరరావు వ్యథ

"మల్లీశ్వరి" చిత్రంలోని పాటలను ఎవరు మరువగలరు ? అంత కర్ణపేయంగా సంగీతం సమకూర్చిన ఎస్. రాజేశ్వరరావుని చలన చిత్ర పరిశ్రమ విస్మరించింది. "నా ఆరోగ్యం బాగుంది నా కిప్పటికీ ఎంతో టపిక వుంది. సినిమా సంగీతం మెలోడీలో ఇప్పటి 'స్పీడు' కు తగ్గట్టు ఏదో చెయ్యాలన్న తపన వుంది '' అంటారాయన. ఇప్పుడు ఎలక్ట్రానిక్, సింథెసైజర్ వచ్చాక మాత అవసరమై రాజేశ్వరరావు లాంటి అనుభవజ్ఞులను నిర్మాతలు విస్మరించడం బాధకరమైన విషయమే. ఇప్పుడు హీరోయిన్ పాటకు, వాంప్ పాటకు తేడా తెలియడం లేదు. మెలోడికన్నా మాతదే పై చెయి అయ్యింది. కాలానుగుణంగా చలన చిత్ర సంగీతంలో మార్పురావడం సహజమే. కాని, పరమ పవిత్రమైన సంగీత కళకూ కొన్ని పరిమితులుంటాయి. ఆ పరిమితులను దాటని శ్రావ్యమైన సంగీతమివ్వడంలో ఎస్. రాజేశ్వరరావు దిట్ట. ఆయన అనుభవాన్ని వినియోగించుకోవలసిన బాధ్యత తెలుగు నిర్మాతలకుంది.

కోటి ఖర్చు పెడితే కృష్ణాపట్నం రేవు రెడీ!

కోటి రూపాయలు ఖర్చు చేస్తే కృష్ణపట్నం రేవుకు శాప విముక్తి కల్గుతుందని శ్రీ నాయుడు దశరథ రామిరెడ్డి చెప్తున్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్థన రెడ్డికి ఈ విషయమై ఆయనొక జాబు వ్రాశారు.

కృష్ణపట్నం రేవు కథ మన కందరికీ తెలిసిందే. 30 ఏళ్ళ నుంచి గగన కుసుమం వలె, ఎండమావి వలె నెల్లూరు జిల్లా ప్రజానీకాన్ని ఊరిస్తున్నది. ఎవరి హయాం నుంచి జరిగిన ప్రయత్నాలన్నీ వ్యర్థమై పోయాయి. ఏ ప్రభుత్వానికీ దీని పట్ల శ్రద్ధ కలుగలేదు. ఆ మధ్య నాయుడు దశరథరామిరెడ్డి గారే వ్యక్తిగతంగా కొంత ప్రయత్నం చేశారు. 1986 లో ఆయనే పూనుకొని, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, తన స్వంత బాధ్యత మీద ఎరువుల దిగుమతి ప్రారంభించారు. ఆ ఏడాది దాదాపు లక్షా 50 వేల టన్నుల ఎరువులను కృష్ణపట్నం ఓడరేవులో దించారు. తిరిగి 1989 లో మరొక సారి దశరథరామిరెడ్డి గారే ఈ ప్రయత్నం చేశారు. అయితే 50 వేల టన్నులు దించగానే, కనీవినీ ఎరుగని రీతిలో సముద్రంలో అలలు లేచి, కండ్లేరు ముఖద్వారం దగ్గర పెద్ద ఇసుకమేట పడింది. అప్పటికి 30 సంవత్సరాలలో అటువంటి అలల ఉధృతి ఎప్పుడూ లేదని సముద్ర శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ పరిణామం వల్ల రేవులో లంగరు వేసి వుండిన స్టీమర్‌ను కాకినాడకు తరలించారు. నాయకులతో పాటు, ప్రకృతి సైతం నెల్లూరు జిల్లా పట్ల చూపిన నిరాదరణ వల్ల ఎరువుల కంపెనీలు కృష్ణపట్నం రేవంటే భయపడే పరిస్థితి ఏర్పడింది.

ముఖ్యమంత్రి మనసు పెట్టి పరిశీలించాలి!

ముఖ్యమంత్రిగా శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి ఈ రేవు అభివృద్ధికి హామి ఇచ్చి వున్నారు. తదనుగుణంగా జిల్లా మంత్రి శ్రీ మాదాల జానకిరాం తన స్నేహితుడైన ఢిల్లీ మంత్రి జగదీశ్ టైట్లర్ ద్వారా ముఖ్యమంత్రి హామీ అమలుకు ప్రయత్నిస్తున్నాడు. 140 కోట్ల పెట్టుబడితో కేంద్రం ద్వారా గాని, లేదా థాపర్స్ వంటి ప్రైవేటు కంపెనీల ద్వారా కాని దీనిని అభివృద్ధి పరుస్తామని జానకిరాం చెప్తున్నారు.

ఈ నేపథ్యంలో శ్రీ నాయుడు దశరథరామిరెడ్డి ముఖ్యమంత్రికి ఒక చిన్న పథకం సూచించారు. 30 లక్షల ఖర్చుతో ఒక డ్రెడ్జర్ కొని మరొక 70 లక్షల ఖర్చుతో లైట్లు, నీటి వసతి, గోడౌన్ల సదుపాయం కల్పిస్తే రేవు మార్చిలోనే కృష్ణపట్నం రేవు ద్వారా తమ సరకులు దిగుమతి చేసుకోవడానికి ఎరువుల కంపెనీలు సిద్ధంగా వున్నాయన్నది దశరథరామిరెడ్డి పథకం. ప్రభుత్వం తలుచుకుంటే కోటి రూపాయలు పెద్ద మొత్తం కాదు. రేవు సర్వతోముఖాభివృద్ధికి కోటి రూపాయలు చాలక పోయినా, శుభప్రారంభం చేయవచ్చు. తదనంతర అభివృద్ధి క్రమానుగతంగా జరిపించ వచ్చు. కోటి రూపాయల ఖర్చుకు దశరథరామిరెడ్డి సూచిస్తున్న కార్యక్రమాలివి - డ్రెడ్జర్ 30 లక్షలు ; లైట్లు - 10, ఫ్లాట్‌ఫారం - 5, సముద్రంలో స్టీమర్లు ఆగే వరకు లైటింగ్ - 10, మంచి నీటి వసతికి - 10, గోడౌన్లు - 30 లక్షలు.

జనార్ధన రెడ్డి గారు ఈ పథకం ఆచరణ పట్ల మనసుపెట్టి పనిచేయాలి! సాధ్యం కాదని తోచినా, ప్రయత్నించి చూడడానికి కోటి రూపాయలు పెద్ద 'రిస్క్' మొత్తం కాదు కదా!

శ్రీ కామాక్షి జ్యోతిష్య నిలయం

C-11, సాయికృష్ణ కాంప్లెక్స్ (మేడమీద)
జొన్నలగడ్డవారివీధి, ట్రంక్‌రోడ్
రాధా థియేటర్ ప్రక్కన, నెల్లూరు.

శాస్త్రీయ పద్ధతులలో జాతకములు వ్రాసి ఫలితములు చెప్పబడును. ముహూర్త ప్రశ్న, గృహవాస్తు విషయములకు సంప్రదించండి.

నెల్లూరు కో - ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్,
నెల్లూరు

టెండరు / వేలము నోటీసు

మా వద్ద వాడని 10 mm ఐరన్ రాడ్స్ 18 నెంబర్లు, వాడని A.C. షీట్లు 2-3 మీటర్ల పొడవులో షుమారు 80 నెంబర్లు, పాత హంప్ ఐరన్ (బేలు పట్టీలు) షుమారు 6 టన్నులు కలవు - సదరు వస్తువుల టెండరు / వేలం ద్వారా అమ్మదలిచినాము.

ఆసక్తి కలవారు టెండరు ఫారమును, మిల్లు ఆఫీసు పనిచేయు వేళల యందు ఉచితముగా పొంది వారు కొనదల్చిన రేట్లను తెలుపుతూ సీల్డు టెండరును 31.1.92 ఉదయం 11 గంటలలోగా మిల్లు చిరునామాకు పంపవలయును. టెండరుతో పాటు రూ. 3000/- ధరావత్తు సొమ్ము చెల్లించవలయును.

టెండరులో తెలిపిన రేటు తక్కువ అనిపించినచో హెచ్చురేటు కొరకు వేలము పాటపెట్టవచ్చును. సదరు వస్తువులను చూడగోరువారు, ఆఫీసు పనిచేయు వేళలలో చూడవచ్చును.

ఆర్. వేణుగోపాలరెడ్డి
మేనేజింగ్ డైరక్టరు
నెల్లూరు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
నెల్లూరు - 4 - ఫోన్ నెం. 27013

కేన్సర్ వ్యాధి బాధితులకు శుభవార్త

అన్నిరకముల కేన్సర్ వ్యాధుల నిపుణుడు

డాక్టరు ఎస్. విజయకుమార్ M.B.B.S. M.D., D.M.R.T.,F.C.I.P గారు మద్రాసు గవర్నమెంటు ఉమెన్స్ హాస్పిటల్, ఎగ్మూరులో పనిచేయు డాక్టరుగారు ప్రతినెల మొదటి ఆదివారము (అనగా 2-2-92) ఈ క్రింది అడ్రస్‌కు నెల్లూరుకు విచ్చేయుదురు

సంప్రదించు వేళలు :
8.A.M to 5 P.M.

డాక్టరు పెళ్ళకూరు సుగుణ M.B.B.S.
ప్రశాంతి క్లినిక్, నవాబ్‌పేట, నెల్లూరు
ఫోన్ : 24240, 26909



ఆహ్వానం

ఆంధ్రా సోషల్ & కల్చరల్ అసోసియేషన్
44, విజయరాఘవ రోడ్, మద్రాసు - 17.

తేది 26.1.92 సాయంత్రం 6 గంటలకు మా అసోసియేషన్
(ఆంధ్రక్లబ్) ఆవరణములో
కళాబంధు. డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి గారికి
(అధ్యక్షులు - తిరుమలతిరుపతి దేవస్థానం)
సన్మానము జరుపబడును.

ముఖ్య అతిథులు గౌ. శ్రీ ఆర్. దామోదర రెడ్డి గారు
(ఆంధ్ర ప్రదేశ్ ఓడరేవుల శాఖామాత్యులు)
శ్రీ పి. సుధాకరరెడ్డి గారు
(అధ్యక్షులు. ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అభివృద్ధి శాఖ) పాల్గొంటారు.

సభానంతరం సాంస్కృతిక ప్రదర్శనలు
పిల్లలచే బ్రేక్‌డ్యాన్స్ మరియు విచిత్ర వేషధారణ
మ్యూజికల్ నైట్ సినీ సంగీత దర్శకుడు
శ్రీ సాలూరి వాసూరావు & పార్టీ
అందరూ ఆహ్వానితులే.

సాంస్కృతిక విభాగం కన్వీనర్ - శ్రీ కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి